తేలిన 'లోక్‌సభ' ఓట్ల లెక్క

- ఇరు జిల్లాల్లో తుది ఓటర్ల జాబితా విడుదల
- ఖమ్మంలో 12,19,243మంది, భద్రాద్రిలో 9,84,906మంది ఓటర్లు
- రెండు జిల్లాల్లోనూ మహిళా ఓటర్లే అధికం



7

కబ్జాకోరులకు ముచ్చెమటలు





- భూ వివాదాలు, మైనింగ్ అక్రమాలపై పోలీసుల కొరడా
- ఆధారాలు చిక్కగానే అరెస్టుల పర్వం
- తాజాగా డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ సహా నలుగురి అరెస్టు
- ఎన్నెస్పీ కెనాల్ భూముల ఆక్రమణలపైనా నజర్
- పోలీసుల అదుపులో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడు

ఖమ్మం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : రాష్ట్రంలో ప్రభుత్వ పాలన మారిన తర్వాత.. భూ కబ్జాలు, మైనింగ్ దందాలు, రియల్ ఎస్టేట్ మోసాలపై పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. విపక్షం, అధికారం అన్న తేడా లేకుండా కేసులు నమోదు చేసి అరెస్టుల పర్వం సాగిస్తున్నారు. గతంలో ఫిర్యాదులున్నా ప్రభుత్వ యంత్రాంగం చూసీచూడనట్టు వ్యవహరించడంతో కోట్ల విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయి. పలుచోట్ల జీవో 59 ద్వారా కబ్జాలకు పాల్పడగా, తాత్కాలిక పర్మిట్లతో గుట్టల తవ్వకాలు జోరుగా సాగించారు.

జిల్లాలోని సాగర్ ఆయకట్టు మిగులు భూములకు సంబంధించి రికార్డులున్నాయని, కొనుగోలు పత్రాలు ఉన్నాయని కొందరు కోట్ల విలువైన భూములు సొంతం చేసుకుంటున్నారు. ఇప్పుడు వీరందరిపై పోలీసుశాఖ అప్రమత్తమైంది. ఒక్కొక్కరిపై కొరడా ఝుళిపిస్తున్నది. ఇటీవల ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, ఆమె భర్త పగడాల నాగరాజు బైపాస్ రోడ్డులో ఎన్ఎస్‌పి కెనాల్ భూమిని ఆక్రమించి జీవో 59 కింద తప్పుడు పత్రాలతో క్రమబద్ధీకరణ, రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తేలడంతో నాగరాజును అరెస్టు చేసి జైలుకు పంపారు. కార్పొరేటర్ శ్రీవిద్యపై కేసు నడుస్తున్నది. ఆమెను కూడా అరెస్టు చేసేందుకు పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. రెవెన్యూ అధికారుల ఫిర్యాదుతో క్రమబద్ధీకరించుకున్న స్థలాన్ని సైతం స్వాధీనం చేసుకున్నారు.

కాగా ఖమ్మంలో ఒక ప్రైవేటు మెడికల్ కాలేజీ సమీపంలో హార్టికల్చర్‌శాఖకు కేటాయించిన భూమితోపాటు మరికొన్ని ఎన్ఎస్‌పి కెనాల్ భూములు ప్రైవేటు వ్యక్తులు క్రమబద్ధీకరణ చేసుకోగా, వాటిని తిరిగి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మరో బీఆర్ఎస్ కార్పొరేటర్ భర్త కూడా ఖమ్మం నగరంలో ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలను ఆక్రమించుకుని స్వాధీనం చేసుకున్నారని, అనేక తప్పుడు పత్రాలు సృష్టించారని ఆరోపణలున్నాయి. వీటిపై కూడా ప్రభుత్వ యంత్రాంగం కూపీలాగుతోంది. బినామీపేర్లతో రిజిస్ట్రేషన్లు చేయించారని తెలిసింది. ఇది కూడా విచారణలో ఉంది. మొత్తం రికార్డులు తేలిన తర్వాత పోలీసులు అతనిపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

కాగా పాలేరు నియోజకవర్గంలోని బీఆర్ఎస్‌కు చెందిన కూసుమంచి సొసైటీ అధ్యక్షుడు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ ఇంటూరి శేఖర్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు. దేవాదాయ శాఖ ఫిర్యాదు మేరకు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. జీళ్లచెరువు దేవస్థానానికి చెందిన 79 ఎకరాల దేవుడి భూమిలో పలు సర్వే నెంబర్లలో 18 ఎకరాల 25 కుంటల భూమిలో రూ.69.29 లక్షల విలువైన మట్టిని అక్రమంగా తరలించారని ఫిర్యాదు చేయడంతో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సులోచన ఫిర్యాదు చేయడంతో పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసి పీడీపీ చట్టం కింద కేసు నమోదుచేసి ఇంటూరి శేఖర్‌తోపాటు చిన్నవెంకన్న, కొండా వెంకన్న, చింతలపాటి రామకృష్ణను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. గతంలో అక్రమ తవ్వకాలపై దేవాదాయశాఖ పోలీసులకు ఫిర్యాదుచేసినా అప్పట్లో పట్టించుకోలేదు. అప్పుడు అధికారపార్టీ ఒత్తిళ్లతో పోలీసులు చూసీచూడనట్టు వ్యవహరించారు. ఇక ఖమ్మం ఎన్ఎస్‌పీ భూముల ఆక్రమణలపై కూడా పోలీసులు అప్రమత్తమయ్యారు. సాగర్ కాలువ భూములను కొందరు ప్రైవేటు భూములుగా రికార్డులు సృష్టించి రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తుండగా, మరికొందరు సాగర్ కాలువ మిగులు భూములను ఒకే భూమిని ముగ్గురికి అమ్ముతున్నారు. సర్వే నెంబర్లు గందరగోళంగా ఉండడం, ఎన్ఎస్‌పీనుంచి ఎన్‌వోసీలున్నాయని రికార్డులు సృష్టించడం, పలురకాల ఆరోపణలు వస్తున్నాయి.

వెలుగుమట్ల ప్రాంతంలోని ఎన్ఎస్‌పి కాలువ మిగులుభూముల విషయంలోఒకే భూమి ఇద్దరు ముగ్గురు తమదేనంటూ ఖమ్మం అర్బన్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. కొందరు కట్టుకున్న షెడ్లను కూడా కూల్చివేశారు. ఇది ఎన్ఎస్‌పీ భూమా, ప్రైవేటు భూమా అన్నది ఎన్ఎస్‌పీ, రెవెన్యూ, సర్వే అధికారులు సంయుక్త సర్వే తేల్చాల్సి ఉంది. అయితే భూమి కొనుగోలుదారులు ఒకే భూమికి మూడు, నాలుగు రిజిస్ట్రేషన్లు ఉండడంతో కొందరు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ నాయకుడిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ సాగిస్తున్నారు. తప్పుడు రికార్డులు అని తేలితే అతన్ని కూడా అరెస్టుచేసే అవకాశం ఉంది. అధికారపార్టీ నేతలను కూడా భూ ఆక్రమణల విషయంలో వదలని పరిస్థితి కనిపిస్తున్నది. దీంతో తప్పుడు పత్రాలు సృష్టించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ముఠాలలో భయాందోళనలు మొదలయ్యాయి.

నేలకొండపల్లిలో ఉద్రిక్తత

- ఇంటూరి శేఖర్‌ను అర్ధరాత్రి అదుపులోకి తీసుకోవడంపై బీఆర్ఎస్ నాయకుల నిరసన



6

నేలకొండపల్లి పోలీస్‌స్టేషన్ వద్ద బీఆర్ఎస్ నిరసన

బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేస్తున్నారు..



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మధు

- కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చింది పరిపాలన చేయడానికి..
- కానీ అధికార బలంతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు..
- అక్రమ కేసులపై న్యాయపోరాటం చేస్తాం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్

7

ఇల్లెందు వైస్ ఎంపీపీపై నెగ్గిన అవిశ్వాసం

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 8: భద్రాద్రి జిల్లా ఇల్లెందు మండల పరిషత్ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ (బీఆర్ఎస్)పై ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, ఇతర ఎంపీటీసీలు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కొత్తగూడెం ఆర్డీవో శిరీష ఆధ్వర్యంలో జరిగిన అవిశ్వాస ప్రత్యేక సమావేశానికి 15మంది ఎంపీటీసీలకుగాను 11మంది హాజరై అవిశ్వాస ఓటింగ్‌లో పాల్గొన్నారు. హాజరైన 11మంది ఎంపీటీసీలు ఇల్లెందు వైస్ ఎంపీపీ ప్రమోద్‌ను పదవి నుంచి తొలగించాలని అవిశ్వాసానికి అనుకూలంగా చేతులెత్తి మద్దతు తెలిపారు. ఇల్లెందు వైస్ ఎంపీపీపై పెట్టిన అవిశ్వాసం నెగ్గిందని ఆర్డీవో శిరీష ప్రకటించారు. కాగా ఈ ప్రత్యేక సమావేశానికి బీఆర్ఎస్‌కు చెందిన ఎంపీటీసీలు దాస్యం ప్రమోద్, శీలం ఉమాదేవి, ప్రజాపంథాకు చెందిన అజ్మీరా బిచ్చా, న్యూడెమోక్రసీకి చెందిన ఈసం పాపమ్మ గైర్హాజరయ్యారు. ఈ సమావేశానికి హాజరైన 11మంది ఎంపీటీసీలు కాంగ్రెస్ పక్షాన ఉన్నారు.

ఈ సారి 'ప్రజావాణి' మధిరలో..

ఖమ్మం కలెక్టరేట్, ఫిబ్రవరి 8: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ సారి మధిరలో నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ నెల 12న మధిర పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ప్రజావాణి ఉంటుందని, అన్ని శాఖల అధికారులు హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ప్రజా ఉద్యమాలు మరింత ఉధృతం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పోటు రంగారావు

- మూడు పార్టీలతో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) కూటమి ఏర్పాటు
- మార్చి 3 నుంచి 5 వరకు ఖమ్మంలో జాతీయస్థాయి మహాసభలు
- ప్రజాపోరాటాలపై కార్యాచరణ సిద్ధం చేస్తాం
- ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

ఖమ్మం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఖమ్మంలో మార్చి 3 నుంచి 5 వరకు నిర్వహించే సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) జాతీయ మహాసభల ద్వారా ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని సీపీఐ ఎంఎల్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు వెల్లడించారు. జాతీయ స్థాయిలో ఇటీవల మూడు పార్టీలతో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ కూటమి ఏర్పడిందని తెలిపారు.

రాజకీయ పార్టీల నాయకులపై గత ప్రభుత్వాలు పెట్టిన రౌడీషీట్ కేసులు కాంగ్రెస్ పార్టీ 7వ గ్యారంటీగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో పోటు రంగారావు మాట్లాడారు.

జాతీయ స్థాయిలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా, పీసీసీ సీపీఐ ఎంఎల్, సీపీఐ ఎంఎల్ ఆర్‌ఐ పార్టీలు... సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా కూటమిగా ఏర్పడడం జరిగిందని, సంఘటితంగా ఉద్యమాలు చేపట్టేందుకు ప్రజాసమస్యలపై పోరాడేందుకు ఖమ్మం సభలు వేదిక కాబోతున్నాయని ఆయన తెలిపారు.

14 రాష్ట్రాలనుంచి ఈ మహాసభలకు 300మందికి పైగా ప్రతినిధులు రాబోతున్నారని తెలిపారు. మార్చి 3న సాయంత్రం 3 గంటలకు ఖమ్మం ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానం నుంచి పెవిలియన్ గ్రౌండ్ వరకు భారీ ప్రదర్శన ఉంటుందని ఈ ప్రదర్శనకు ప్రతీప్‌సింగ్ ఠాగూర్, సుభాష్‌దేవ్, సంజయ్ సంఘ్వీతో పాటు పలువురు జాతీయ, రాష్ట్ర నేతలు హాజరవుతున్నారని తెలిపారు.

అలాగే 4, 5 తేదీల్లో భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రతినిధుల సభలు జరుగుతాయని, ఈ సభల్లో జాతీయస్థాయి ప్రజాపోరాటాలపై కార్యాచరణ సిద్ధంచేస్తామని తెలిపారు. దేశంలో హిందుత్వ కార్పొరేట్, మతతత్వ రాజ్యస్థాపన ప్రయత్నం జరుగుతోందని, ప్రజాస్వామిక ఉద్యమాల ద్వారా ఎదుర్కొంటామని తెలిపారు.

కృష్ణా జలాలతో ప్రాంతీయ ఉన్మాదం

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణాజలాల వివాదంతో ప్రాంతీయ ఉన్మాదాన్ని రెచ్చగొట్టేందుకు ప్రభుత్వాలు, కొన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, దీనిని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా తీవ్రంగా ఖండిస్తోందని రంగారావు తెలిపారు. సమన్వయంతో పాలక ప్రభుత్వాలు కృష్ణా జలాల సమస్యను పరిష్కరించాలని, ఇప్పటికే నదీజలాలపై న్యాయస్థానాలు ట్రిబ్యునల్స్ పనిచేస్తున్నాయని, నదీజలాల వివాదాలతో ప్రాంతీయ ద్వేషాలు రెచ్చగొడితే భవిష్యత్తులో మహారాష్ట్ర, ఆంధ్రా, కర్ణాటక రాష్ట్రాలనుంచి మరిన్ని విభేదాలు తలెత్తుతాయని తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా రాజకీయపార్టీల నాయకులపై రౌడీషీట్ కేసులు నమోదవుతున్నాయని, ఖమ్మంలో ప్రజాపంథా నాయకులపై కూడా రౌడీషీట్ కేసులు పెట్టి అరెస్టుచేశారని రంగారావు ఆరోపించారు. అక్రమంగా నమోదైన రౌడీషీట్, పీడీయాక్టు కేసులు పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

నర్సంపేటలో మావోయిస్టు పార్టీ ప్రకటనను వాట్సాప్‌లో ఇతర రిపోర్టర్లకు పంపించారనే కారణంతో జర్నలిస్టు స్వామిపై ఉపా చట్టం కింద కేసు పెట్టి అరెస్టు చేశారని, కేసును వెంటనే ఎత్తివేయాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, గుర్రం అచ్చయ్య, జి.రామయ్య, ఆవుల అశోక్, వై.పుల్లయ్య, ఝాన్సీ, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య, ఆరోగ్య శాఖలో కలకలం

45 మంది డిప్యూటేషన్ల రద్దు

ఖమ్మం కలెక్టరేట్/కొత్తగూడెం(ఆంధ్రజ్యోతి), ఫిబ్రవరి 8: వైద్యశాఖలో అన్ని విభాగాలకు చెందిన వర్క్ ఆర్డర్లు, డిప్యూటేషన్లను రద్దు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో డిప్యూటేషన్లపై పనిచేస్తున్న 45 మందిని వెనుకకు పంపిస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జి వైద్యాధికారి డాక్టర్ రామూనాయక్ తెలిపారు. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన 45 మంది డిప్యూటేషన్లపై ఖమ్మంలో విధులు నిర్వహిస్తున్న వారిని తిరిగి వారి స్థానాలకు పంపించినట్లు తెలిపారు. వీరిలో ముగ్గురు డాక్టర్లు, హెడ్ నర్సులు ఇద్దరు, స్టాఫ్ నర్సులు 16 మంది, ఎంపీహెచ్ (ఫీమేల్) ఒకరు, మేల్ ఒకరు, డిప్యూటీ స్పెషల్ ఆఫీసర్, హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్, హెల్త్ ఎడ్యుకేటర్‌లు ఒక్కొక్కరు చొప్పున, సీనియర్ అసిస్టెంట్లు ముగ్గురు, జూనియర్ అసిస్టెంట్లు ముగ్గురు. ప్రొజెక్షనిస్టు , పబ్లిక్ హెల్త్ నర్సు ఒక్కొక్కరు, పబ్లిక్ హెల్త్ నర్సులు (ఎన్‌టీ) ఇద్దరు, ఎల్‌డీ కంప్యూటర్ , ల్యాబ్ టెక్నీషియన్ , ఫార్మాసిస్టు ఒక్కొక్కరు చొప్పున, సెకండ్ ఏఎన్ఎం ఇద్దరు, ఆఫీస్ సబార్డినేట్లు ఇద్దరు చొప్పున మొత్తం 45 మంది డిప్యూటేషన్లు రద్దుచేసినట్టు డీఎంహెచ్‌వో డాక్టర్ రామునాయక్ తెలిపారు. ఇక భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రాష్ట్రంలో అత్యధికంగా 80మంది డిప్యూటేషన్‌పై పని చేస్తుండగా తాజా ఉత్తర్వులతో వారంతా ఇప్పుడు తమ పూర్వస్థానాలకు వెళ్లాల్సి ఉంది.



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్

పకడ్బందీగా 'గ్యాస్' పథకం

- లబ్ధిదారుల ఎంపిక వేగిరం చేయాలి
- సమీక్షలో కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం కలెక్టరేట్, ఫిబ్రవరి 8: మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500కే గ్యాస్ సిలిండర్ పథకానికి లబ్ధిదారుల ఎంపికకు క్షేత్ర తనిఖీలు త్వరితగతిన పూర్తి చేయాలని ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నుంచి నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్యాస్‌సిలిండర్ పథకం క్షేత్ర తనిఖీల తీరుపై సమీక్ష చేపట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం కింద రూ. 500కు గ్యాస్ సిలిండర్ అందించేందుకు లబ్ధిదారుల క్షేత్ర పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో ఈ పథకం కోసం 3 లక్షల 20 వేల 605 దరఖాస్తులు రాగా, లక్షా 70 వేల 655 రేషన్ కార్డ్ డాటాబేస్‌తో మ్యాపింగ్ అయివున్నట్లు తెలిపారు. మిగిలిన లక్షా 49 వేల 950 దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలన్నారు. దరఖాస్తుల్లో గ్యాస్‌ఏజెన్సీ పేరు, వినియోగదారుని నెంబరు పొందుపర్చని చోట వివరాలు సేకరించాలన్నారు. కుటుంబం యూనిట్‌గా దరఖాస్తుల పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో 34 మంది గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నట్లు, ప్రతి వినియోగదారుడు గ్యాస్ కనెక్షన్ ను ఆధార్‌తో లింక్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబానికి ఆ విషయం నమోదు చేయాలన్నారు. లబ్ధిదారుల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు.

ఈ సమీక్షలో జెడ్పీ సీఈవో వింజం వెంకట అప్పారావు, డీపీవో హరికిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, ఆర్డీవో జి.గణేష్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా సంక్షేమ అధికారి సుమ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎస్వో అంకుర్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ఎస్వో విమల్, డిస్ట్రిబ్యూటర్లు కిరణ్, మనోజ్, వాసు, నగేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువత వాయుసేనలో చేరండి

▸ ఎయిర్‌ఫోర్స్ నాన్ కమిషన్ అధికారులు ▸ 'అగ్నివీర్' ఉద్యోగాలపై విద్యార్థులకు అవగాహన

ఖమ్మం స్పోర్ట్స్, ఫిబ్రవరి 8: యువత వాయుసేనలో చేరి తమ కలలను సాకారం చేసుకోవాలని ఎయిర్‌ఫోర్స్ నాన్ కమిషన్ అధికారులు కె. రాజేష్, దేవకాంత్‌మిశ్రా పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మం నగరంలోని కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాల లో జరిగిన 4 సంవత్సరాల (అగ్నివీర్ పథకంలో భాగంగా) కాలపరిమితి కలిగిన వాయుసేన ఉద్యోగాలపై కళాశాల యువతకు అవగాహనా సమావేశం నిర్వహించారు. ఎయిర్ ఫోర్స్‌లో ఉండే టెక్నికల్, నాన్ టెక్నికల్, జీడీ కానిస్టేబుల్, ఇతర పోస్టులపై వారు విద్యార్థులకు వివరించారు. ఆయా పోస్టులకు ఈనెల 11 సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, అనంతరం మార్చి 17న ఆన్‌లైన్‌లోనే ప్రిలిమినరీ పరీక్ష నిర్వహిస్తారని అందులో క్వాలిఫై అభ్యర్థులకు త్వరలో ఎయిర్‌ఫోర్స్ ర్యాలీ నిర్వహించి భారీగా ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. యువత నాలుగేండ్ల కాలపరిమితి కలిగిన 'వాయువీర్' ఉద్యోగాలపై అధిక సంఖ్యలో మక్కువ చూపాలని వారు ఆకాంక్షించారు. నాలుగేళ్ల సర్వీసు అనంతరం రిటైర్‌మెంట్ ఉంటుందని ఆ సమయంలో ఎయిర్‌ఫోర్స్ నిర్వహించే తుదుపరి పరీక్షలు పాసైన 25 శాతం మంది వాయువీర్‌లు పర్మనెంట్‌గా ఉద్యోగాలలో కొనసాగవచ్చని వారు తెలిపారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో సునిల్‌రెడ్డి, వాలీబాల్ కోచ్ అక్బర్‌అలీ, ప్రియదర్శిని కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎయిర్‌ఫోర్స్ అధికారులు

కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌ని కలిసిన వీవీసీ రాజా

● ఖమ్మం ఎంపీ టికెట్‌పై వినతి

ఖమ్మంసంక్షేమవిభాగం, ఫిబ్రవరి 8: రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ దిపాదాస్‌మున్షీని వీవీసీ సంస్థల చైర్మన్ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా) గురువారం ఆమె హైదరాబాద్‌లో కలుసుకున్నారు. ఆమెను సన్మానించారు. లోకసభ ఎన్నికల్లో ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా తనకు టికెట్‌ను కేటాయించాలని కోరారు. వీవీసీ సంస్థల ఆధ్వర్యంలో ఇప్పటి వరకు చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు. గెలవటానికి ఉన్న అవకాశాలను వివరించారు.


దిపాదాస్‌మున్షీని సన్మానిస్తున్న వీవీసీ సంస్థల చైర్మన్

నేలకొండపల్లి పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తత

▸ బీఆర్ఎస్ నేత, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ సహా నలుగురి అరెస్టు
▸ అర్ధరాత్రి అదుపులోకి తీసుకోవడంపై బీఆర్ఎస్ నాయకుల నిరసన
▸ ఆలయ భూముల్లో అక్రమ తవ్వకాలపై పోలీసుల చర్య

కూసుమంచి/నేలకొండపల్లి, ఫిబ్రవరి 8: కూసుమంచి మండలం జీళ్లచెరువులోని ఆలయాల భూముల్లో అనుమతుల మాటున అక్రమంగా సాగిన మట్టి తవ్వకాలపై ప్రభుత్వం కొరడా ఝళిపించింది. ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఇంటూరి శేఖర్ సహా నలుగురిని బుధవారం అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేశారు.

కొంతకాలం క్రితం జీళ్లచెరువు గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానాల భూముల్లో అనుమతుల మాటున అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి విక్రయిస్తున్నారని కొందరు గ్రామస్థులు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గౌతమ్‌ను మంత్రి ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు దేవాదాయ, రెవెన్యూశాఖల ఆధ్వర్యంలో అధికారులు ఉమ్మడి సర్వే నిర్వహించి అక్రమంగా మట్టి తవ్వకాలు జరిగినట్లు గుర్తించి కలెక్టర్‌కు నివేదిక అందించారు. దీంతో ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నేత ఖమ్మం డీసీసీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

నలుగురు నిందితులపై కేసు

అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఖమ్మంరూరల్ ఏసీపీ బస్వారెడ్డి తెలిపారు. ఆలయాలకు సంబందించిన భూముల్లో ఎలాంటి అనుమతి లేకుండా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో దేవాలయ, రెవెన్యూ, మైనింగ్ అధికారులు సర్వేచేసి విచారణ చేశారని తెలిపారు. 79 ఎకరాల భూమిలో రూ.61.29లక్షల విలువచేసే 3.6లక్షల మెట్రిక్ టన్నుల గ్రావెల్‌ను అక్రమంగా తవ్వకాలు జరిపిదోచుకెళ్లారని, దీనిపై చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ అస్టెంట్ కమిషనర్ సులోచన ఫిర్యాదు మేరకు డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్‌తో పాటు జీళ్లచెరువుకు చెందిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ చెన్న వెంకన్న, ఆలయ డైరెక్టర్ కొండ వెంకన్న, జేసీబీ ఓనర్ చింతలపాటి రామకృష్ణను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు తెలిపారు.

నేలకొండపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఉద్రిక్తత

దేవాదాయశాఖ అస్టెంట్ కమిషనర్ సులోచన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసిన పోలీసులు బుధవారం అర్ధరాత్రి సమయంలో ఖమ్మంలోని నివాసంలో ఇంటూరి శేఖర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నేలకొండపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణు, పలువురు పార్టీ నాయకులు, శ్రేణులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో అర్ధరాత్రి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం ఏమిటని మధు కూసుమంచి సీఐ జితేందర్‌రెడ్డిని ప్రశ్నించారు.

ఈ క్రమంలో పోలీసులకు బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం జరగడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దేవాదాయశాఖ అధికారుల ఫిర్యాదు మేరకే శేఖర్‌ను అదుపులోకి తీసుకున్నామని, గురువారం ఉదయం కోర్టులో హాజరుపరుస్తామని నచ్చచెప్పడంతో నాయకులు వెళ్లిపోయారు. గురువారం ఉదయం శేఖర్‌ను కూసుమంచి పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి అక్కడినుంచి మరో ముగ్గురిని అదుపులోకి తీసుకొని కోర్టుకు తరలించారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తాతా మధు

హరితశోభితం రామానుజవరం

▸ సీఎంను కలిసే అవకాశమొస్తే రామానుజవరం గురించి వివరిస్తా ▸ పద్మశ్రీ గ్రహీత వనజీవి రామయ్య ▸ కోటారెడ్డి దంపతులకు సన్మానం

తల్లాడ, ఫిబ్రవరి 8: అడుగడుగునా పచ్చదనంతో రామానుజవరం గ్రామంలో హరిత విప్లవం శోభిల్లుతుందని, నిత్యం మొక్కల పెంపకం కోసం పరితపిస్తున్న తాజా మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి, వైస్‌ఎంపీపీ శివపార్వతీ దంపతుల కృషి అభినందనీయమని పద్మశ్రీ గ్రహీత వనజీవి రామయ్య కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసే అవకాశం వస్తే రామానుజవరం మొక్కల పెంపకం గురించి వివరిస్తానన్నారు. ఈనెల నాల్గోతేదీన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'ఊరికి ఉపకారి' అనే ప్రత్యేక కథనం చదివి రామానుజవరం సందర్శించాలనిపించిందన్నారు. ఈమేరకు గురువారం తల్లాడ మండలం రామానుజవరం గ్రామాన్ని ఆయన సందర్శించి పల్లె ప్రకృతివనం, వైకుంఠధామం, నల్లచెరువు తదితర ప్రాంతాలను పరిశీలించారు. రామయ్య మాట్లాడుతూ మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుతూ స్వచ్ఛమైన ప్రాణవాయువు భవిష్యత్ తరాలకు ఫలసాయం అందించేందుకు కోటారెడ్డి లక్షలాదిరూపాయలు ఖర్చుచేసి మొక్కలు నాటి వాటిని సంరక్షించటం మహా వృక్ష యజ్ఞం లాంటిదన్నారు. ఖమ్మం-మహబూబాద్ జాతీయ రహదారిలో తాను నాటి పెంచి పోషించిన 1500కుపైగా భారీ వృక్షాలు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నరికివేస్తుండటం వల్ల కొంతకాలంగా కలిగిన బాధ నుంచి రామానుజవరంలో పెరుగుతున్న హరితవనాలను చూసి ఉపశమనం పొందానని ఆయన పేర్కొన్నారు. మొక్కలు పెంచటం భావితరాలకు తరగని నిధి అని, శాస్త్రీయంగా ఒక్కో వృక్షం వల్ల లక్షలాదిరూపాయలు విలువ చేసే ప్రయోజనం చేకూరుతుందని ఆయన వివరించారు. తమ పదవీ కాలంలో లక్షలాదిరూపాయలు ఖర్చుచేసి 200కుపైగా రకాల వేలాది మొక్కలు పెంచి పోషిస్తున్న శీలం కోటారెడ్డి దంపతులను ప్రజాప్రతినిధులంతా ఆదర్శంగా తీసుకొని మొక్కల పెంపకం చేపట్టాలని ఆయన కోరారు. అనంతరం మొక్కలు నాటి కోటారెడ్డి, శివపార్వతీ దంపతులను ఆయన సన్మానించారు.


రామానుజవరంలో హరితవనాన్ని సందర్శిస్తున్న వనజీవి రామయ్య

కిన్నెరసాని కాలువలో పడి బాలుడి మృతి

పాల్వంచ, ఫిబ్రవరి 8: ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కిన్నెరసాని కాలువలో జారి పడి బాలుడు మృతి చెందిన సంఘటన పాల్వంచలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కోదాడ టీచర్స్‌కాలనీకి చెందిన జర్పుల మంజుల తన ఇద్దరు పిల్లలతో సహా మూడు రోజుల క్రితం గాజులగూడెంలోని తన పుట్టింటికి వచ్చింది. గురువారం ఉదయం తాను ఇంట్లో పని చేస్తుండగా తన చిన్న కుమారుడు కుశాల్ (3) తోటి పిల్లలతో ఆడుకోవడానికి ఇంటికి దగ్గరలోని కిన్నెరసాని కాలువ వద్దకు చేరుకున్నాడు. అక్కడ ఆడుకుంటుండగా కుశాల్ కాలు జారి కాలువలో పడ్డాడు. గమనించిన తోటి చిన్నారి రిత్విక కేకలు వేసింది. అదే సమయంలో కొద్ది దూరంలో ఉన్న గుగులోతు రవి ఆమె కేకలకు స్పందించి కాలువలో దిగి కుశాల్‌ను ఒడ్డుకు చేర్చాడు. కానీ అప్పటికే నీటమునిగి ఊపిరాడక కుశాల్ మృతి చెందాడు. మృతుడి తల్లి జర్పుల మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ అడిషనల్ ఎస్ఐ రాఘవయ్య తెలిపారు.

పాల్వంచలో 10 కిలోల గంజాయి పట్టివేత..

పాల్వంచ, ఫిబ్రవరి 8: అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పాల్వంచ టౌన్ పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన షేక్ రిజ్వాన్ సీలేరులో గంజాయి కొనుగోలు చేశాడు. సీలేరు నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సు ఎక్కాడు. పాల్వంచ జీసీసీ గోడౌన్ వద్ద సమీపంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా తాను ఎక్కిన బస్సునుకూడా తనిఖీ చేస్తే తాను పట్టుబడతానని గ్రహించిన అహ్మద్ బ్యాగుతో సహా బస్సులోనుంచి దూకి పారిపోవడానికి ప్రయత్నించాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు కొద్దిదూరంలోనే అతనిని అదుపులోకి తీసుకుని అతని వద్ద ఉన్న బ్యాగును పరిశీలించారు. అందులో 10 కేజీల ఎండు గంజాయి ప్యాకెట్లు లభించాయి. దీంతో అతనిని స్టేషన్‌కు తరలించారు. గంజాయి విలువ సుమారు రూ.2.60 లక్షలు ఉంటుందన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పాల్వంచ టౌన్ ఎస్ఐ బానాల రాము తెలిపారు.

ప్రమాదవశాత్తు ఐటీసీ ఉద్యోగి మృతి

బూర్గంపాడు, ఫిబ్రవరి 8: ఇంట్లో జారిపడి ఐటీసీ ఉద్యోగి మృతి చెందిన ఘటన గురువారం సారపాకలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. మండల పరిదిలోని సారపాక పంచాయతీలో గల గాంధీనగర్‌కు చెందిన చందావత్ కోటయ్య(50) అనే వ్యక్తి ఐటీసీ కర్మాగారంలో ఎంప్లాయిగ్ విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం రాత్రి సమయంలో తన ఇంటిలో బాత్‌రూమ్‌కు వెళ్లి వస్తుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడినట్లు తెలిపారు. దీంతో తలకు బలమైన గాయమైంది. గమనించిన కుటుంబసభ్యులు క్షతగాత్రుడిని భద్రాచలం తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారని పెర్కొన్నారు. గురువారం మృతుడి కుమారుడు బాలాజీ ఫిర్యాదు మేరకు బూర్గంపాడు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఏడు ఎకరాల జామాయిల్ తోట దగ్ధం

కల్లూరు, ఫిబ్రవరి 8 కల్లూరులోని పుల్లయ్యబంజరు వీధి వైపున గల ఏడు ఎకరాల జమాయిల్ తోట దగ్ధంకాగా రూ.3.50 లక్షల ఆస్తి నష్టం జరిగింది. స్థానికంగా పుల్లయ్యబంజరు వీధి వైపున గల మద్దినేని రాధకృష్ణ, మద్దినేని శ్రీనువాసరావులకు సంబంధించి 5 ఎకరాలు, బొడ్డు వీరయ్య, నరిసంహారావులకు సంబంధించి మరో 2 ఎకరాలు జామాయిల్ తోటకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించటంతో ఈ అగ్నిప్రమాదం సంభవించి ఉండవచ్చునని పలువురు భావిస్తున్నారు. సంఘటనపై సత్తుపల్లి అగ్నిమాపక దళం వారికి సమాచారం అందించగా మంటలను అదుపులోకి తీసుకోవచ్చారు. కల్లూరు పోలీసులు కూడా వివరాలు సేకరించారు.

సంపాదకులు, రచయితలపై ఎన్ఐఏ దాడులు ఆ ప్రజాస్వామికం: ప్రజాపంథా

ఖమ్మంసంక్షేమవిభాగం, ఫిబ్రవరి 8: ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా గుర్తింపు పొందిన భారతదేశంలో పత్రికా సంపాదకులు, రచయితలు, కవులు, కళాకారులపై ఎన్ఐఏ వంటిసంస్థలు దాడు చేయటం ఆ ప్రజాస్వామిక చర్య అని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఖండించారు. హైదరాబాద్‌లో వీక్షణం సంపాదకులు, రచయిత వేణుగోపాల్, రవిశర్మ తదితర రచయితల నివాసాల్లో గురువారం తెల్లవారుజామునుంచే ఎన్ఐఏ దాడులు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటువంటి దాడులను మానుకోవాలని పోటు రంగారా వు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

చింతకాని, ఫిబ్రవరి 8: విద్యుత్‌షాక్‌తో రైతు మృతిచెందిన ఘటన మండల పరిధిలోని మత్కేపల్లి నామవరం గ్రామంలో గురువారం మధ్యాహ్నం సమయంలో జరిగింది. మృతుని బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...అదే గ్రామానికి చెందిన మృతుడు జిల్లపల్లి నాగేందర్ (50) ఇంటికి సమీపంలో తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న బావి వద్ద విద్యుత్ మోటార్ ఆన్ చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్‌షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ ఆలకుంట రాజేందర్ పరిశీలించారు. ఘటనపై మృతుని బంధువులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

అంతర్‌రాష్ట్ర దొంగల అరెస్టు

12 తులాల బంగారం, 53 తులాల వెండి ఆభరణాల స్వాధీనం

వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ ఏఎస్పీ చెన్నయ్య

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 8: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్‌రాష్ట్ర దొంగలను అరెస్టు చేసి, వారి నుంచి బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పీ జోగుల చెన్నయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీస్‌స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం కేసుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలం సత్యనారాయణపురానికి చెందిన పొన్నాల శివశంకర్, కొత్తగూడెం వాసి తిరుపతి, ప్రశాంత్, రమేష్, ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన పందిరి వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారు అనంతారం చెందిన ఎడ్ల సుమన్, జంపయ్య, కేసముద్రం మండలం అమీనాపురానికి చెందిన కన్నా రేణుక, ఎడ్ల సంధ్య ముఠాగా ఏర్పడ్డారు. వారు కొంతకాలంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు పాల్వంచ, హైదరాబాద్, మహబూబాబాద్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు ప్రాంతాల్లో పలు దొంగతనాలకు పాల్పడుతుండేవారని తెలిపారు. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్ వద్ద గురువారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అనుమానాస్పదంగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని తనిఖీ చేసి, దానికి బైక్‌కు సరైన పత్రాలు లేకపోవడంతో పోలీసులు శివశంకర్, ఎడ్ల సుమన్‌ను అదుపులోకి తీసుకుని, విచారించారు. దీంతో వారు దొంగతనాలకు పాల్పడిన వివరాలను పోలీసులకు వివరించారు. పలుచోట్ల దొంగతనం చేసిన ఐదు కేసుల్లో 12 తులాల బంగారం, 53 తులాల వెండి ఆభరణాలను పోలీసులు వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పీ చెన్నయ్య తెలిపారు. సుమారు వాటి విలువ రూ.5.60 లక్షలు ఉంటుందని తెలిపారు. ఇదే కేసులో కన్నా రేణుక, దాసరి జంపయ్య కూడా ఉన్నారని, వారు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. నిందితులను చాకచక్యంగా వ్యవహరించి, పట్టుకున్న టౌన్ డీఎస్పీ సత్యనారాయణ, టౌన్ ఇన్‌చార్జి సీఐ రమేష్, మహబూబాబాద్ ఎస్సైలు రామారావు, పవన్‌ను ఏఎస్పీ అభినందించి, రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఏఎస్పీ పండారీ చేతన్ ఉన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో గుండెపోటుతో ముగ్గురి మృతి

▸ దమ్మపేటలో ఏఎస్ఐ శ్రీనివాసరావు, రంగంబంజర, అశ్వారావుపేటలో ఇద్దరు వ్యాపారుల హఠాన్మరణం

దమ్మపేట/తల్లాడ/అశ్వారావుపేట, ఫిబ్రవరి, 8: గుండెపోటుతో ఏఎస్ఐ శ్రీనివాసరావు (60) గురువారం హఠాన్మరణం చెందారు. దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు ఉదయం గుండెనొప్పి వస్తున్నట్లు తెలిపారు. కొద్దిసేపటికి దమ్మపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మృతి చెందారు. దీంతో దమ్మపేట స్టేషన్‌లో విషాదం అలుముకుంది. ఈవిషయం తెలుసుకున్న అశ్వారావుపేట సీఐ కరుణాకర్, ఎస్ఐ సాయికిషోర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది నివాళులు అర్పించారు. జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్ , అత్తులూరి వెంకటరామారావు తదితరులు సంతాపం తెలిపారు. శ్రీనివాసరెడ్డిది స్వగ్రామం ఖమ్మం జిల్లా మధిర. ఆయనకు భార్య ముగ్గురు కుమార్తెలు వున్నారు.


శ్రీనివాసరావు (ఫైల్)

రంగంబంజరలో మామిడి కాయల వ్యాపారి ..

తల్లాడ: తల్లాడ మండలం రంగంబంజర గ్రామంలో బుధవారం రాత్రి గుండెపోటుతో మామిడికాయల వ్యాపారి షేక్.ఇస్మాయిల్ (52)హఠాన్మరణం చెందారు. ఇస్మాయిల్‌కు భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇస్మాయిల్ 11ఏండ్లుగా మామిడి వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ప్రతి సీజన్‌లో 15కుపైగా కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నాడు. గ్రామంలోని ప్రజలందరితో సత్సంబంధాలు కలిగిన ఇస్మాయిల్ అకాల మరణంతో తీవ్ర విషాదం నెలకొంది. ఇస్మాయిల్ మృతదేహాన్ని కల్లూరు, తల్లాడ మండలాలకు చెందిన వందలాదిమంది సందర్శించి నివాళులర్పించారు.


ఇస్మాయిల్ (ఫైల్)

అగర్‌బత్తీలు అమ్ముతూ..

అశ్వారావుపేట: అశ్వారావుపేట పట్టణం, ఏఎస్ఆర్ నగర్‌కు చెందిన కల్లార్ సింగ్ (60) గురువారం ఉదయం ఏపీలోని జీలుగుమిల్లి మండలం, రాచన్నగూడెంలో అగర్‌బత్తీలు అమ్ముకుంటుండగ గుండెపోటుకు గురై మృతి చెందారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కల్లార్ సింగ్ టీవీఎస్ వాహనంపై అత్తర్లు, అగర్‌వత్తీలు ఊరూర అమ్ముకుంటూ తిరుగుతుంటాడు. గురువారం ఉదయం అశ్వారావుపేట సరిహద్దులోని రాచన్నగూడెం వెళ్లి అగర్‌బత్తీలు విక్రయిస్తుండగ గుండెనొప్పి వచ్చింది. అక్కడ స్థానికులతో చెప్పడంతో గ్రామస్థులు అతనికి సీపీఆర్ చేసి కాపాడే ప్రయత్నం చేసినప్పటికి ఫలితం దక్కలేదు. అక్కడే ప్రాణాన్ని వదిలాడు. ఇతనికి భార్య, కుమార్తు ఉన్నారు. చిరువ్యాపారి మృతి ఏఎస్ఆర్ నగర్‌లో విషాదాన్ని నింపింది.

గోల్డ్‌స్కీం పేరుతో మోసం..

▸ న్యాయం చేయాలని వాటర్‌ట్యాంక్ ఎక్కిన మహిళలు, యువకుడు
▸ నేలకొండపల్లి మండలం గువ్వలగూడెంలో సంఘటన

నేలకొండపల్లి, ఫిబ్రవరి 8: నెలకు రూ.5వేల చొప్పున సంవత్సరం కడితే, కట్టిన డబ్బులకు బంగారం ఇస్తామని చెప్పి కట్టించుకుని, సంవత్సరం దాటినా డబ్బులు కానీ, బంగారం కానీ ఇవ్వక పోవటంతో మోసపోయామని గ్రహించిన ఇద్దరు మహిళలు, ఓ యువకుడు గురువారం వాటర్ ట్యాంకు ఎక్కిన సంఘటన గువ్వలగూడెం గ్రామంలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మానికి చెందిన ఆభరణ జ్యుయలరీస్‌లో నెలకు రూ.5వేలు కడితే, సంవత్సరం పూర్తైన అనంతరం బంగారం ఇస్తామని నమ్మించి గ్రామానికి చెందిన ఆర్మీ మాజీ జవాన్ పాలడుగు రంగారావు డబ్బులు కట్టించుకున్నాడు. సంవత్సరం తరువాత అడిగితే రేపు, మాపంటూ కాల యాపన చేసాడన్నారు. ఈలోగా ఆభరణ జ్యుయలరీస్ మూసివేసినట్లు తెలిసిందన్నారు. కొద్ది రోజుల తరువాత అడిగితే నేను ఇవ్వను ఏం చేసుకుంటారో చేసుకోండని సమాధానం చెపుతున్నారని వాపోయారు. రంగారావు నుంచి ఎంతకీ సమాధానం రాకపోవటంతో ట్యాంకు ఎక్కి నిరసన తెలిపినట్లు బాధితులు మల్లెల పార్వతి, మందడపు చంద్రకళ, ముప్పాళ్ళ ఉపేందర్ తెలిపారు. తమకు న్యాయం చేసేవరకు వాటర్ ట్యాంకు దిగమని భీష్మించుకున్నారు. రంగారావు డబ్బు కట్టిన వాళ్ళు మొత్తం 12 మంది వరకు ఉన్నారని చెప్పారు.

న్యాయం చేస్తా, దిగి రండి: నేలకొండపల్లి ఎస్ఐ సతీష్

సమాచారం అందుకున్న నేలకొండపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. ఎస్ఐ సతీష్ బాదితులతో మాట్లాడారు. సమస్యను చెప్పకుండా, ఫిర్యాదు చేయకుండా అందోళన చేయటం సరికాదన్నారు. ట్యాంకు దిగి రావాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇస్తే తప్పకుండా న్యాయం చేస్తానన్నారు. ఎస్ఐ హామీతో పార్వతి, చంద్రకళ, ఉపేందర్‌లు వాటర్‌ట్యాంకు దిగి వచ్చారు. అనంతరం నేలకొండపల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. సాధ్యమైనంత త్వరలోనే న్యాయం చేస్తానని ఎస్ఐ బాధితులకు హామీ ఇచ్చారు.


ట్యాంక్ ఎక్కిన బాధితులు

అడిగితే ఇవ్వటం లేదు: సతీష్, బాధితుడు

తాను 12 నెలలు నెలకు రూ.5వేల చొప్పున చెల్లించానని గువ్వలగూడెంకు చెందిన గోగినేని సతీష్ చెప్పారు. కట్టిన సంవత్సరం తర్వాత నుంచీ అడుగుతున్నప్పటికీ రామారావు నుంచి ఎటువంటి సమాధానం రావటం లేదన్నాడు. తమకు న్యాయం చేయాలని కోరాడు.

ప్రజల భావోద్వేగాలతో ఓట్ల రాజకీయం

▸ ప్రజా సమస్యలు విస్తృతంగా చర్చనీయాంశం కావాలి
▸ ప్రజల్లో సన్నగిల్లుతున్న కొనుగోలు శక్తి
▸ 16న దేశ వ్యాప్త సమ్మెతో ప్రభుత్వం కదిలిరావాలి
▸ సార్వత్రిక సమ్మె ఆవశ్యకత సెమినార్‌లో మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్

ఖమ్మంసంక్షేమవిభాగం, ఫిబ్రవరి 8: దేశ ఆర్థిక వ్యవస్థ శరవేగంగా పెరుగుతోందని పాలకులు బాకాలు ఊదుతున్న వేళ ప్రజల కొనుగోలు శక్తి మరింతగా పడిపో యిందని, దేశ వ్యాప్తంగా ప్రజా సమస్యలు విస్తతంగా చర్చనీయాంశం కావాలని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఒకవైపు ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంటే పారిశ్రామికాభివృద్ధి ఎలా జరుగుతుందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దురదృష్టవశాత్తు ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా ప్రభుత్వాలు ఇతర అంశాలను వ్యూహాత్మకంగా చర్చకు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు. ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో గురువారం వ్యవసాయ కార్మిక సంఘాలు సంయుక్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మె అంశంపై సెమినార్‌లో ప్రొఫెసర్ నాగేశ్వర్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. దేశంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దేశ వ్యాప్తంగా పెరుగుతున్న నిరుద్యోగం, ఉపాధి కల్పన లోపం, సామాన్యుల సమస్యలు ఏజెండగా చర్చలు జరగాల్సిన సమయంలో ఆయా అంశాలు చర్చకు రాకుండా కేంద్ర ప్రభుత్వం అయోధ్య రామమందిరాన్ని, పాకిస్థాన్ సరిహద్దు, చైనా అంశాలను చర్చకు తీసుకొస్తోందన్నారు. ప్రజల మధ్య భావోద్వేగాలను రెచ్చగొట్టి పార్టీలు రాజకీయంగా లబ్ధిపొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించా రు. ఇండియా కూటమి నుంచి కొందరిని కావాలనే బయటకు లాగుతున్నారన్నారు. మీడియా సైతం ప్రజలు, ప్రజా సమస్యలకు ప్రాధాన్యం కల్పించడం లేదన్నారు. రైతులు, కార్మికులు, కర్షకుల సమస్యలను సంఘటితంగా దేశం ముందు ఉంచేందుకు 16వ తేదీన దేశ వ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మె ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. సమ్మెపై కార్మికులు, రైతులు, ఇతర వర్గాల సామూహిక డిమాండ్ ఏంటనేది దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు తెలుస్తుందన్నారు. సదస్సులో సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఎం జిల్లా ఇంచార్జీ కార్యదర్శి యర్రా శ్రీకాంత్, రైతు సంఘం నాయకులు దొండపాటి రమేశ్, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్, తిమ్మిడి హనుమంతరావు, శింగు నర్సింహారావు, తోట రామాంజనే యులు, జీ రామయ్య, కళ్యాణం వెంకటేశ్వరరావు, పాషా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రొఫెసర్ నాగేశ్వర్, సెమినార్‌కు హాజరైన వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు

వైరా కాల్వల ఆధునికీకరణకు రూ.86.80కోట్లు

▸ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన అధికారులు
▸ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన డిప్యూటీ సీఎం భట్టి

వైరా, ఫిబ్రవరి 8: వైరా రిజర్వాయర్ కుడి, ఎడమ కాల్వల ఆధునికీకరణ కోసం రూ.86.80 కోట్లు మంజూరు కు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సుముఖత వ్యక్తం చేశారు. బుధవారం వైరా మండలంలోని తమ స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో తన సోదరుడు, దివంగత పీసీసీ అధ్యక్షుడు మల్లు అనంతరాములు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం నీటిపారుదల శాఖ ఈఈ బాబూరావు, డీఈ పి.శ్రీనివాస్‌తో భట్టి సమీక్షించారు. వైరా కుడి, ఎడమకాల్వల ఆధునికీకరణ కోసం పంపించిన ప్రతిపాదనల గురించి అడిగి తెలుసుకున్నారు. రూ.86.80కోట్ల నిధులకు ప్రతిపాదనలు పంపించామని అధికారులు తెలిపారు. ఎడమ కాల్వ 24కిలోమీటర్లు పొడవు ఉండగా గతంలో 7.8కిలోమీటర్లు ఆధునీకరణ జరిగిందని ఇంకా మిగిలిన కాల్వలను అభివృ ద్ధి చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. అయితే 20.5వ కిలోమీటర్ వరకు ఈ కాల్వల సిమెంట్ గోడల ని ర్మాణానికి ప్రతిపాదనలు పంపించారు. అలాగే ఎడమ కాల్వ 15కిలోమీటర్ల పొడవు ఉండగా గతంలో 9.5కిలోమీ టర్ వరకు ఆధునీకరణ జరిగిందని ఇంకా ఆరు కిలోమీట ర్ల కాల్వలను అభివృద్ధి చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. 2007-08 ప్రాంతంలో రూ.65కోట్ల జపాన్ బ్యాంకు నిధులతో ఇంతకముందు ఈ రెండు కాల్వల ఆధునికీకరణ పనులను భట్టి విక్రమార్క చొరవతోనే పూర్తిచేశారు. ఇప్పుడు ఆర్థికశాఖ మంత్రి కావడంతో మిగిలిన ఆధునీకర ణ పనులపై ఆయన ప్రత్యేక శ్రద్ధసా రించారు. 'వైరా కాల్వ లకు కాసులివ్వండి'. అనే శీర్షికన గతనెల మొదటి వారం లో 'ఆంధ్రజ్యోతి'లో ఓ కథనం ప్రచురితమైంది. ఆకథనం కూడా భట్టి దృష్టికి వెళ్లింది. ఈ కాల్వల ఆధునీకరణ పనుల కోసం అవసరమైన నిధులకు ప్రతిపాదనలు పంపించాలని స్వయంగా భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆరుసార్లు బడ్జెట్లలో కాల్వల ఆధునీకరణ కోసం నిధుల కేటాయింపు చేసినప్పటికీ ఒక్కపైసా మంజూరు కాలేదు. ఇప్పుడు భట్టి విక్రమార్క అవసరమైన ప్రతిపాదనలు తయారుచేయాలని అధికారులను ఆదేశించటం, వెంటనే రూ.86.80 కోట్లకు ప్రతిపాదనలు పంపించారు. ఆ ప్రతిపాదనలు ఎంతవరకు వచ్చాయని స్వయంగా భట్టి విక్రమార్క అధికారులను ప్రశ్నించారు. ఆప్రతిపాదనలను కూడా పరిశీలించారు. గురువారం నుంచి మొదలయ్యే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఈ నిధుల కేటాయింపు ఖాయమైందని స్పష్టమవుతుంది.


అధ్వానంగా ఉన్న కుడికాల్వ

సాగుదాం.. ఆయిల్‌పామ్

- ఖమ్మం జిల్లాలో వేగంగా నూనె పంట విస్తరణ
- ఈ ఏడాది లక్ష్యం 11,500 ఎకరాలు
- మార్చికల్లా పూర్తి చేయాలని భావిస్తున్న అధికారులు
- రైతులకు రాయితీపై మొక్కలు, డ్రిప్ పరికరాలు
- ఒక్కసారి వేస్తే 30 ఏళ్లపాటు ఆదాయం

ఖమ్మం వ్యవసాయం, ఫిబ్రవరి 8: ఆయిల్‌పామ్‌కు డిమాండ్ ఉన్న నేపథ్యంలో జిల్లాలో సాగు విస్తీర్ణం వేగంగా పెంచేందుకు యంత్రాంగం చర్యలు చేపడుతున్నది. ప్రాథమిక సర్వేలో కేవలం 3 వేల ఎకరాలు సాగుకు అనుకూలమున్నట్లు గుర్తించగా, విడతల వారీగా పంటను విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించి ముందు కెళ్తున్నది. గత సంవత్సరం 12,100 ఎకరాల పంటకు లక్ష్యం పెట్టుకోగా 10,600 ఎకరాలలో తోటలు వేశారు. ఈ సంవత్సరం మరో 11,500 ఎకరాలలో పామాయిల్ తోటల విస్తీర్ణం పెంచడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ దిశగా చర్యలను వేగవంతం చేశారు. నవంబర్, డిసెంబర్ నెలల్లో వంద శాతం టార్గెట్‌ను పూర్తిచేయాల్సి ఉండగా, సాధ్యం కాలేదు. దీంతో మార్చిలోగా 100 శాతం పూర్తి చేసే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. ఈ ఏడాది లక్ష్యంలో 6వేల ఎకరాలలో పామాయిల్ పూర్తవగా త్వరలోనే పూర్తి లక్ష్యం చేరుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. కాగా జిల్లాలో 1500 మంది రైతులు పామాయిల్ సాగులో ఉన్నారు.

రాయితీలు.. రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించే దిశగా ప్రభుత్వం జిల్లాలో ఆయిల్ పామ్ తోటల పెంపకాన్ని ప్రోత్సహించింది. ఆయిల్ పామ్ పెంచేందుకు ముందుకు వచ్చే రైతులకు సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందిస్తోంది. ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం రాయితీ ఇస్తుండగా, ఇతర రైతులకు 50 శాతం అందిస్తోంది. ఇక నాలుగేళ్లపాటు ఎకరానికి రూ. 2 వేల విలువైన ఎరువులు సరఫరా చేస్తున్నారు. రైతులు మొక్కలు నాటిన నాలుగో యేట నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది. 30 ఏళ్లపాటు రైతులకు ఆదాయం వస్తూనే ఉంటుంది.


పామాయిల్ సాగును పరిశీలిస్తున్న ఉద్యాన అధికారులు

దీర్ఘకాలిక పంట పామాయిల్.. ప్రభుత్వ లక్ష్యం బాగానే ఉన్నా దశాబ్దాల పాటు పత్తి, మిర్చి, ఇతర సంప్రదాయ పంటలను సాగు చేసిన రైతాంగం ఇప్పుడిప్పుడే క్రమంగా పామాయిల్ సాగు వైపు మళ్లుతోంది. ఒక్కసారి పంటను సాగు చేస్తే సుమారు 30 ఏళ్లపాటు దిగుబడులు ఇచ్చే దీర్ఘకాలిక పంటగా ఉన్న పామాయిల్‌ను సాగు చేసేందుకు రైతాంగం మొగ్గుచూపుతోంది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంత రైతులు కూడా పామాయిల్ సాగుపైనా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అశ్వారావుపేట, దమ్మ పేట రైతులు ఈ వరసలో ముందున్నారు.







ఆయిల్ పాం సాగుకు ప్రాధాన్యం
జి.అనసూయ, ఖమ్మం జిల్లా ఉద్యాన శాఖ అధికారి

అయిల్‌పాం సాగుకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యమిస్తోంది. ఫలితంగా రైతుల్లో ఆసక్తి పెరుగుతోంది. ఆయిల్‌ఫామ్‌సాగుకు ప్రాధాన్యమిస్తుండటంతో రైతులు కూడా ఆసక్తి చూపుతున్నారు. వరితో పాటు జామాయిల్, సుబాబుల్, మామిడి రైతులు కూడా ఆయిల్‌ఫామ్‌వైపు మళ్లుతున్నారు. ఎకరానికి 57మొక్కలు అవసరం కాగా.. ఒక్కో మొక్క ధర రూ.193 ఉంటుంది. మలేషియానుంచి దిగుమతయ్యే ఈమొక్కలను కేవలం రూ.20కుమాత్రమే అందిస్తున్నాం. తొలుత రైతులు ఉద్యానశాఖ మండల అధికారి ద్వారా నమోదుచేయించుకోవాలి.

మొదలైన మహాలక్ష్మి

- రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకం దరఖాస్తుల్లో తప్పుల సవరణ
- ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో ఈనెల 10లోగా పూర్తి
- వీ. వెంకటాయపాలెంలో పరిశీలించిన కలెక్టర్ గౌతమ్

ఖమ్మం సంక్షేమవిభాగం/ రఘునాథపాలెం, ఫిబ్రవరి 8: రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా ఇప్పటికే గృహజ్యోతి లబ్ధిదారుల ఎం పికను పూర్తి చేస్తోంది. కాగా, గురువారం నుంచి మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించేందుకు కసరత్తు చేస్తోంది. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల్లో గ్యాస్ కంపెనీ పాస్ పుస్తకం నెంబర్ల తప్పులను సరిచేసే కార్యక్రమాన్ని ప్రారంభించింది. క్షేత్రస్థాయిలో బృందా లను ఏర్పాటు చేసి ప్రత్యేక మొబైల్ యాప్‌లో తప్పులను క్షణాల్లో సరిచేసి ఆన్‌లైన్ చేస్తోంది. కాగా రఘునాథపాలెం మండలం వీ వెంకటాయపాలెంలో ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ వీపీ గౌతమ్ క్షేత్రస్థాయిలో పరిశీలన చేశా రు. దరఖాస్తుదారుల నివాసాలకు వెళ్లి గ్రామ పంచాయతీ బృందాలు మొ బైల్ యాప్‌లో గ్యాస్ తప్పిదాలను పరిశీలించి సూచనలు చేశారు.



తప్పుల సవరణ అనంతరం దరఖాస్తు విజయవంతమైందని వచ్చిన మెసేజ్

ప్రత్యేక యాప్ ద్వారా క్షణాల్లో తప్పుల సవరణ

ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల్లో తప్పిదాలను ఆన్‌లైన్‌లో గుర్తించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మొబైల్ యాప్‌ను రూపొందించింది. ప్రజాపాలన గ్రామ సభలో మహాలక్ష్మి పథకంలో రూ.500లకే గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తులు చేసిన వారి జాబితాను మొబైల్ యాప్‌లో అందుబా టు లో ఉంచింది. అందులో గ్యాస్ పుస్తకం నంబర్, ఇతర వివరాల్లో తప్పులు న్న నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తుదారుల నివా సాల్లో ప్రత్యేక బృందాలు సరి చేస్తున్నాయి.

ప్రతి మండలం నుంచి 6వేల నుంచి 8వేల వరకు

ప్రతి మండలంలో 6 వేల నుంచి 8వేల వరకు దరఖాస్తులు గ్యాస్ కంపె నీ పేర్లు, పాస్ పుస్తకం నెంబర్లు తప్పుగా నమోదయ్యాయి. దీంతో కలెక్టర్ వీపీ గౌతమ్ మండలాల వారీగా జిల్లా అధికారులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించి 10లోగా తప్పుల సవరణ జరిగేలా కార్యాచరణ చేశారు. ఇందులో భాగంగా రఘునాథపాలెం మండ లం లో జడ్పీ సీఈవో అప్పారావు గ్రామ పంచాయతీలకు వెళ్లి బృందాలతో కలిసి తప్పుల సవరణపై పర్యవే క్షణ చేశారు. కాగా, జిల్లాలో మహాలక్ష్మి పథకం కోసం 3,20,605 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 1,70,655 రేషన్ కార్డులు డేటాబేస్‌తో మ్యాపింగ్ అయ్యాయి. మిగులు దరఖాస్తులపై అధికారులు క్షేత్రస్థాయి తనిఖీలు చేస్తున్నారు.


మహాలక్ష్మి యాప్‌లో తప్పుల పరిశీలనను పర్యవేక్షిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్

ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా సత్తుపల్లి వాసి


కనకదుర్గాచారి

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి8: సత్తుపల్లి పట్టణానికి చెందిన వీకేడీ.చారి వెలిశాల ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. సత్తుపల్లి పట్టణానికి చెందిన వెలిశాల వెంకటాచారి, కోటీశ్వరమ్మ దంపతుల కుమారుడు డాక్టర్ వెలిశాల కనకదుర్గాచారి 10వ తరగతి వరకు జ్యోతి నిలయం స్కూల్‌లో చదివారు. ఉన్నత చదువుల కోసం కేరళలోని కొజికోడ్‌లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనే జ్‌మెంట్ (ఐఐఎం), కేరళ యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. పలు రాష్ట్రాలలోని యూనివర్సిటీలలో అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్‌గా పనిచేసిన ఆ యన ఇటీవల ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యా లయంలో పరిశోధనా విభాగంలో బిజినెస్ అండ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్‌గా నియమి తులై బాధ్యతలు స్వీకరించారు. పేద కుటుంబం నుంచి కష్టపడి చదివి ప్రపంచంలోనే ఉత్తమ యూనివర్సిటీలో నియమితులైన వెంకటాచారిని పలువురు అభినందించారు.

వేంసూరు రెవెన్యూ కార్యాలయానికి కల్లూరు ఆర్డీవో

- ఉద్యోగుల వివరాల సేకరణ
- పనితీరు మార్చుకోవాలని హెచ్చరిక

వేంసూరు, ఫిబ్రవరి 8: వేంసూరు మండల రెవెన్యూ కార్యాలయంలో కొందరు ఉద్యోగులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై.. కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.అశోకచక్రవర్తి గురువారం స్వయంగా కార్యాలయానికి వచ్చి వివరాలు సేకరించినట్లు తెలిసింది. వేంసూరు మండల రెవెన్యూ కార్యాలయంలో ఉద్యోగులు పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై ఆంధ్రజ్యోతిలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి, ఈ సందర్భంగా ఆర్డీవో ఉద్యోగులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగుల పనితీరుపై ఆయన తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో పాటు ఆరోపణలు వచ్చిన ద్యోగుల నుంచి లిఖిత పూర్వకంగా వివరణ కూడా తీసుకున్నారని తెలిసింది. సొంత మండలానికి చెందిన ఉద్యోగులు కొందరు ప్రధానంగా అవినీతి, అక్రమాల్లో సూత్రధారులుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో కార్యాలయంలో పనుల కోసం వచ్చేవారిని వేధిస్తే చర్యలు తప్పవని ఆర్డీవో హెచ్చరించినట్లు తెలిసింది. ఇప్పటికే ఈ ఆరోపణలకు సంబంధించి నిఘా వర్గాలు కూడా మండలంలో బాధిత రైతుల నుంచి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిసింది.

గాంధీనగరం స్టేషన్‌లో బెల్గావి ఎక్స్‌ప్రెస్ హాల్టింగ్

కారేపల్లి, ఫిబ్రవరి 8: ఎట్టకేలకు బెల్గావి ఎక్స్‌ప్రెస్ రైలు గాంధీనగరంలో గురువారం ఆగింది. సామాజిక కార్యకర్త రాంమ్మూర్తి కృషితో రైల్వే అధికారు లు ప్రయాణికుల సౌకర్యార్థం ఈ రైలును గాంధీనగరం స్టేషన్‌లో ఆపేం దుకు సమ్మతం తెలిపారు. కర్ణాటక రాష్ట్ర బెల్గావి నుంచి ఈ ఎక్స్‌ప్రెస్ రైలు బయలు దేరుతుంది. గతంలో నడిచిన ఈ ఎక్స్‌ప్రెస్ రైలును కొంతకాలం క్రితం అధికారులు రద్దు చేశారు.ఈ నెల 5 నుంచి అధికారులు పునఃప్రారంభించారు. అయితే ఈ ఎక్స్‌ప్రెస్ రైలుకు గాంధీనగరంలో హాల్టింగ్ ఇవ్వాలని మండల పరిధిలోని సామాజికకార్యకర్త వేముల రాంమ్మూర్తి రైల్వే శాఖ అధికారులను కలసి విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన సంబంధిత రైల్వే అధికారులు రెండు నిమిషాలపాటు ఆగేందుకు సమయం ఇచ్చారని రాంమ్మూర్తి తెలిపారు.


గాంధీనగరం స్టేషన్‌లో ఆగిన బెల్గావి ఎక్స్‌ప్రెస్

మిరపకు గండం.. సింగరేణికో దండం



పై చిత్రంలో కన్పిస్తున్న మిరపకాయలు నాణ్యంగా ఉన్నాయి కదూ! జిల్లా మొత్తం వైరస్ బారిన పడిన తోటల్లోని కాయల్లో అంతంతమాత్రంగా నాణ్యత ఉంటే.. ఈ కాయలు పొడుగ్గా కన్పిస్తున్నాయి కదూ! వాస్తవానికి అవి ఇంకా నాణ్యంగా, మరింత పొడువుగా ఉండేవే. సింగరేణి దుమ్ము, ధూళి వల్ల అవి అలా అయిపోయాయి. కాయలపై మచ్చ కూడా ఉండటంతో వ్యాపారులు కొనుగోలు చేయరని రైతులు అంటున్నారు.

- ఓబీ దుమ్ము, ధూళితో మిరపతోటలు ప్రభావితం
- 70 ఎకరాల్లో రాలిన మిర్చిపూత, కాత
- అన్నదాతల కన్నీటి పర్యంతం
- చేలను పరిశీలించిన కేవీకే శాస్త్రవేత్తలు

మణుగూరుటౌన్, ఫిబ్రవరి 8: అసలే ఈ ఏడాది మిరప చేలు అంతంత మాత్రంగా ఉన్నాయి. నల్లి, వైరస్ ధాటికి మిరప పూత, కాత సగానికి సగం పడిపోయింది. కొన్నిచోట్ల రైతులు తోటలను పూర్తిగా దున్నేశారు. ఉమ్మడి జిల్లా మొత్తం ఇలాంటి పరిస్థితి ఉంటే.. మణుగూరు మండలం తిర్లాపురం రైతులది మరో దుస్థితి. ఈ ఏడు ఇక్కడ సాగు చేసిన మిరప తోటల్లో ఎదుగుదల బాగుంది. పూత, కాత పర్వాలేదనుకుంటున్న తరుణంలో సింగ రేణి రైతులు నోట్లో దుమ్ముకొట్టింది.

70 ఎకరాల్లో మిర్చి సాగు చేశారు

మణుగూరు మండలం తిర్లాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని అగ్ర హారం రైతులు ఈ ఏడాది 70 ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. ఇందులో ఇరవై మంది కౌలు రైతులున్నారు. ఎకరానికి రూ.2.50 లక్షలు పెట్టుబడి పెట్టారు. మిగతా ప్రాంతాల్లో పంటంతా తుడిచిపెట్టుకుపోయినప్పటికీ ఇక్కడ మాత్రం ఏపుగా పెరిగింది. పూత, కాత బాగుండటంతో రైతుల్లో హర్షం వ్యక్తమైంది. పడ్డ కష్టానికి ప్రతిఫలంగా పూత, కాత కన్పిస్తుం డటంతో అప్పులు తీరుతాయని, కొద్దోగొప్పో డబ్బులు మిగులుతాయనే ఆశ రైతుల్లో పెరిగింది. కానీ ఆ రైతుల ఆశలను సింగరేణి ఓబీ వమ్ము చేసింది. అగ్రహారం పరిధిలో సింగరేణి ఓబీ దుమ్ము, ధూళి మిరప పంటను నాశనం చేసింది. ఎగిసిపడుతున్న దుమ్ము, ధూళి మిరప పూత, కాత పై తీవ్ర ప్రభావం చూపింది. పూత మాడిపోవడం, కాయలు రాలిపోవడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఉన్న కాయలు కూడా తక్కువ నాణ్యతతో ఉంటున్నాయని రైతులు అంటున్నారు. విస్తరణలో భాగంగా సింగరేణి మల్లేపల్లి ప్రాంతంలో గనిని ఏర్పాటు చేసింది. ఇక్కడ బొగ్గు వెలికి తీసే ప్రక్రియలో వెదజల్లే ఓబీ దుమ్ము మిర్చి పంటపై దట్టంగా పరుచుకుంటోంది. దీనికి ధూళి కూడా తోడుకోవడం ఆ పంటను కోలుకోకుండా చేస్తోంది. మొదట్లో పంట ఎదగకపోవడంతో ఇదంతా వైరస్ లేదా ఇతర చీడపీడల వల్ల అనుకుని రైతులు పురుగులమందులు పిచికారీ చేశారు. కానీ ఆ తర్వాత అసలు కారణం తెలుసుకుని సింగరేణి, వ్యవసా యాధికారులకు, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో పాటు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేశారు. జనవరి 29న గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రమందజేసి తమను ఆదుకోవాలని బాధిత రైతులు కోరారు.


మిర్చి తోటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు

తోటను పరిశీలించిన కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తలు

అగ్రహారం మిర్చి రైతుల వినతుల మేరకు గురువారం కొత్తగూడెంలోని కృషి విజ్ఞాన కేంద్రానికి సంబంధించిన శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ న్నతాధికారులు ఏరియా సింగరేణి సేఫ్టీ అధికారి భాస్కర్‌రావుతో కలిసి మిర్చి తోటలను పరిశీలించారు. తోటలను, మిర్చిని పరిశీలించిన అధికారులు నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని, తగిన న్యాయం చేస్తామని హామీనిచ్చినట్లు బాధిత రైతులు తెలిపారు. ఈ విష యమై ఏరియా జీఎం దుర్గం రామచందర్‌తో చర్చిస్తా మని తెలిపారని రైతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏడీ లాల్‌చంద్, మణుగూరు ఏడీఏ తాతారావు, ఏవో రామశివరావు, కేవీకే సైంటిస్టులున్నారు. ఈ సందర్భంగా బాధిత సింగరేణి నిర్వాసిత రైతులు రావుల రాములు, బండ్ల శ్రీను, బండ్ల ప్రసాద్, అటిక రమేష్, ఎగ్గడి గణేష్, మురళి, శ్రీను విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. మిర్చి పై లక్షలు పెట్టుబడులుగా పెట్టామని, ప్రభుత్వం ఆదుకోకపోతే తమకు అప్పులే మిగులుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

నూతన కానిస్టేబుళ్ల శిక్షణకు సిద్ధమైన సీటీసీ

కేంద్రాన్ని సందర్శించిన సీపీ సునీల్‌దత్

ఖమ్మంక్రైం, ఫిబ్రవరి 8: త్వరలో ప్రారంభం కానున్న స్టైపండరీ క్యాడెట్ ట్రెయినీ పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణకు సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ సిద్ధమైంది. ఈమేరకు కేంద్రా న్ని గురువారం ఖమ్మం పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మా ట్లాడుతూ కానిస్టేబుళ్ల అభ్యర్థులు శిక్షణ కోసం రానున్నారని, శిక్షణ ఇచ్చేందుకు అవస రమైన మౌళిక సదుపాయాలతో పాటు శిక్షణ తరగతుల నిర్వహణకు అధికారులు కస రత్తు పూర్తిచేసినట్టు తెలిపారు. రాష్ట్ర పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ఆదేశాల మేరకు ఖ మ్మం పోలీసు శిక్షణ కేంద్రంలో 250 మంది అభ్యర్థులకు శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేశామన్నారు. శిక్షణ కేంద్రంలోని కంప్యూటర్‌ల్యాబ్, గ్రంథాలయం, బ్యారక్స్, భోజనశాల, తా గునీటి సౌకర్యం, విశ్రాంతి గదులు, తరగతి గదులు, విద్యుత్ సరఫరా, ఔట్‌డోర్, ఇం డోర్ తరగతుల నిర్వహణతో పాటు ఇతర సదుపాయాలను ఆయన స్వయంగా పరిశీ లించారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నరసయ్య, పోలీస్ హౌజింగ్ బోర్డు డీఈ రాందాస్, ఏఈ రాంచందర్, ఆర్ఐ కామరాజు, తిరుపతి పాల్గొన్నారు.


శిక్షణకేంద్రాన్ని పరిశీలిస్తున్న సీపీ సునీల్‌దత్

సీఎస్సీ డిజిటల్ కేంద్రంలో దోపిడీ

ఆధార్ మార్పులు, చేర్పులకు రూ.300 వసూలు

ఆందోళన చేపట్టిన కామేపల్లి యువత

కామేపల్లి, ఫిబ్రవరి 8: కామేపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎస్సీ డిజిటల్ కేంద్రంలో అధిక చార్జీలు వసూలు చేస్తూ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు.. సీఎస్సీ డిజిటల్ కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈకేంద్రంలో బయో మెట్రిక్ ద్వారా చిన్న పిల్లల ఆధార్ కార్డుల నమోదు ఉచితంగా చేయాలి, ఆధార్‌లో మార్పులు, బయోమెట్రిక్‌కు రూ.100 తీసుకోవాలి కానీ కామేపల్లి మండల కేంద్రంలోని సీఎస్సీ నిర్వాహకుడు రూ.300 వసూలు చేస్తున్నారనే ఆరోప ణలున్నాయి. దీంతో ఆగ్రహించిన కామేపల్లికి చెందిన కొందరు యువకులు సీఎస్సీ కేంద్రం ఎదుట ఆందోళన చేశారు. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్ఐ సక్రూ సీఎస్సీ కేంద్రాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. తహసీల్దార్ సుధాకర్‌ను వివరణ కోరగా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.


సీఎస్సీ డిజిటల్ కేంద్రం నిర్వాహకులతో కామేపల్లి యువత వాగ్వాదం

తేలిన 'లోక్‌సభ' ఓట్ల లెక్క

- ఇరు జిల్లాల్లో తుది ఓటర్ల జాబితా విడుదల
- రెండు జిల్లాల్లోనూ మహిళలే అధికం
- ఖమ్మంలో 12,19,243
- భద్రాద్రిలో 9,84,906 మంది ఓటర్లు

ఖమ్మం కలెక్టరేట్/కొత్తగూడెం(ఆంధ్రజ్యోతి), ఫిబ్రవరి 8: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం, భద్రాద్రి జిల్లాల తుది ఓటర్ జాబితాను ఎన్నికల సంఘం గురువారం ప్రకటించింది. ఈ తుది జాబితాల ప్రకారం ఖమ్మం జిల్లాలో 12,19,243 మంది, భద్రాద్రి జిల్లాలో 9,84,906 మంది ఓటర్లు ఉన్నారు. ఇరు జిల్లాల ఓటర్లలోనూ మహిళలే అధికంగా ఉండడం గమనార్హం.. ఖమ్మం జిల్లా ఓటర్ల జాబితాను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ ప్రకటించారు. జనవరి 1న ముసాయిదా జాబితాను ప్రకటించిన అధికారులు ఆరోజు నుంచి ప్రత్యేక ఓటర్ల సవరణ (ఎస్ఎస్ఆర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ నేపథ్యంలో ఫారం 6, 7, 8, 8ఏ విభాగాల్లో దరఖాస్తులు అందాయి. ప్రత్యేక ఈఆర్వో నెట్ ద్వారా ఓటర్ల జాబితాను శుద్ధి చేశారు. తాజా జాబితాలో 2,411ఓట్లు మాత్రమే పెరిగాయి. కొత్తగా మొత్తం 23,903 కొత్త ఓటర్లు చేరగా వివిధ కారణాలతో 21,492 ఓట్లను తొలగించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 9.84,906మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 4,78,685 మంది, మహిళలు 5,06,165 మంది, ఇతరులు 56 మంది ఉన్నారు.

యువ ఓటర్ల హవా

రాష్ట్రంలోనే యువ ఓటర్లు అధికంగా ఉన్న జిల్లాగా ఖమ్మం నమోదైంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే అధికారులు ఈ విషయాన్ని ప్రకటించారు. జిల్లాలో గురువారం ప్రకటించిన ఓటర్ల జాబితాలోనూ 18నుంచి 19 ఏళ్ల వయస్సున్న ఓటర్లు 37,818 మంది ఉన్నారు. 20 నుంచి 29 ఏళ్ల వారు 2,46,892 మంది, 30 నుంచి 39 ఏళ్ల వారు 3,23,969 మంది ఉన్నారు.

ఖమ్మం జిల్లాలో నియోజకవర్గాల వారీగా ఓటర్లు ఇలా..

సెగ్మెంట్	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం	పోలింగ్ కేంద్రాలు
ఖమ్మం	1,54,837	1,68,203	51	3,23,091	355
పాలేరు	1,15,201	1,24,301	8	2,39,510	289
మధిర	1,06,787	1,14,573	10	2,21,370	268
వైరా	93,412	99,168	6	1,92,586	252
సత్తుపల్లి	1,18,006	1,24,668	12	2,42,686	292
మొత్తం	5,88,243	6,30,913	87	12,19,243	1,456

భద్రాద్రి జిల్లాలో నియోజకవర్గాల వారీగా ఓటర్లు ఇలా..

సెగ్మెంట్	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం	పోలింగ్ కేంద్రాలు
పినపాక	99,525	1.03,189	5	2,02,719	241
ఇల్లెందు	1,09,699	1,14,704	4	2,24,407	241
కొత్తగూడెం	1,19,715	1,27,921	33	2,47,669	253
అశ్వారావుపేట	7,70,44	81,171	7	1,58,223	184
భద్రాచలం	72,702	79,179	7	1,51,888	176
మొత్తం	4,78,685	5,06,165	56	9,84,906	1,095



బీఆర్ఎస్ నేతల్ని టార్గెట్ చేస్తున్నారు

- బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు కందాళ, సండ్ర

ఖమ్మంకార్పొరేషన్, ఫిబ్రవరి 8: బీఆర్ఎస్ పార్టీ నాయకులను ఇబ్బంది పెట్టటమే ధ్యేయంగా అధికారపార్టీ నాయ కులు పనిచేస్తున్నారని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తా తా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్‌రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య విమర్శించారు. గురువారం జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 10 ఏళ్లలో ఏం జరిగిందో, ఈ 2నెలల్లో ఏం జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. 58,59 జీవోల ద్వారా ఎవరు లబ్ధిపొందారో రెవెన్యూమంత్రి బయటకు తీయాలన్నారు. అఖిలపక్షంతో నిజనిర్ధారణ కమిటీవేసి, తప్పులు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. అధికారులకు ఫోన్‌చేసి బీఆర్ఎస్ పార్టీలకు చెందిన వారికి పనులు చేయవద్దని బెదిరించటం ప్రజాస్వామ్యమా? అని ప్రశ్నించారు.జాతీయ రహదారికి కావాల్సిన మట్టిని అందించిన బీఆర్ఎస్ నాయకుడు ఇంటూరి శేఖర్‌పై అక్రమ కేసులు పెట్టారని పేర్కొన్నారు. అధికార పార్టీనేతలు చేసే పనులకు అధికారులను బలిపశువులను చేస్తున్నారన్నారు. అక్రమ కేసులు పెడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధైర్యపడవద్దని, వారికి తాము అండగా ఉంటామని తాతా మధుసూదన్, సండ్ర, కందాళ పేర్కొన్నారు.వ్యక్తులను టార్గెట్ చేయటం మంచిపద్ధతి కాదని, వారికి అధికారులు సహకరించవద్దని కోరారు. బీఆర్ఎస్ నాయకుడు ఇంటూరి శేఖర్‌ను మూడు, నాలుగు పోలీస్‌స్టేషన్లకు మార్చి భయభ్రాంతులకుగురి చేశారన్నారు. కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చింది పరిపాలన సాగించటానికి తప్ప కక్ష సాధింపు చర్యలకు కాదన్నారు.రెండున్నర ఏళ్ల క్రితం హైవే రహదారి నిర్మాణానికి మట్టికోసం ఇబ్బందిగా ఉంటే రైతులను ఒప్పించి, హైవే పనులు ఆగకుండా చేశామని, అప్పటి ఈవో కూడా మట్టి తవ్వకాలకు అనుమతిని ఇచ్చారన్నారు. విలేకరుల సమావేశంలో డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్య, నాయకులు ఉప్పల వెంకటరమణ, బెల్లం వేణు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ అవకాశం కల్పిస్తే మళ్లీ మీ ముందుకు

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మంకార్పొరేషన్, ఫిబ్రవరి 8: రాజ్యసభ సభ్యుడిగా చరిత్రలో నిలిచిపోయే పలు ఘటనల్లో భాగస్వామ్యం కావటం తన అదృష్టమని, దీనిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కల్పించారని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. కేసీఆర్ తనకు తిరిగి అవకాశం ఇస్తే తిరిగి మీ ముందుకు వస్తానన్నారు. రాజ్యసభలో పదవీకాలం పూర్తయిన సభ్యులకు సభ గురు వారం వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా రాజ్యసభలో వద్దిరాజు మాట్లాడుతూ ఇరవైనెలలు తన పదవీకాలంలో పాత, కొత్త పార్లమెంట్ భవనాల్లో కూర్చునే అవకాశం దొరకటం, అలాగే రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటువేసే అవకాశం రావటం మర్చిపోలేని అనుభూతిని మిగిల్చిందన్నారు. అనేక దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్‌బిల్లుపై తమ పార్టీ తరపున మాట్లాడే అవకాశం రావటం చారిత్రాత్మక సంఘటనగా భావిస్తున్నానన్నారు. సమ్మక్కసారలమ్మ గిరిజన యూనివర్సిటీ తన హయాంలోనే మంజూరు కావటం మరచి పోలేనని వద్దిరాజు పేర్కొన్నారు. కేసీఆర్ తనకు అవకాశమిస్తే తిరిగి రాజ్యసభ సభ్యుడిగా వస్తానని తెలిపారు.


రాజ్యసభలో మాట్లాడుతున్న వద్దిరాజు రవిచంద్ర

భూ వివాదంపై ఫిర్యాదు- పోలీసుల అదుపులో కాంగ్రెస్ నాయకుడు

ఖమ్మంక్రైం, ఫిబ్రవరి8: ఖమ్మంనగర శివారులోన ఓ భూమి విషయంలో తప్పుడు పత్రాలు సృష్టించటమే కాకుండా, సదరు భూమి విషయంలో దౌర్జన్యం చేశారనే ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ నాయకుడు బానోత్ బాలాజీ నాయక్‌తో పాటు మరికొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అర్బన్ పోలీసుల వివరాల ప్రకారం.. వెలుగుమట్లలోని ఓ భూవివాదంపై చింతనిప్పు లాలయ్య, కాటేపల్లి నవీన్‌బాబు, కళ్యాణ కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ నాయకుడు బానోతు బాలాజీనాయక్, రామ్మూర్తి, రావూరి నరసింహారావు తోపాటు మరికొందరిపై విడివిడిగా మూడు కేసులు నమోదు చేశారని తెలసింది. ఈ నేపథ్యంలో బాలాజీనాయక్‌తో పాటు పలువురిని ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు స్టేషన్ వద్దకు వచ్చి పోలీసులతో మాట్లాడారు. అనంతరం బాలాజీనాయక్‌ను ఖానాపురం తరలించి విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

జోరుగా మట్టి వ్యాపారం

- సత్తుపల్లిలో చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- గ్యాంగ్‌వార్‌ను తలపిస్తున్న మట్టి వ్యాపారుల పోటీ

సత్తుపల్లి, ఫిబ్రవరి8: సత్తుపల్లి మండలంలో మట్టి వ్యాపారం జోరుగా సాగుతోంది. అక్రమ మట్టి తవ్వకాలు సాగిస్తున్న వ్యాపారులు కొందరు రాజకీయ నాయకుల అండదండలతో రెచ్చిపోతున్నారు. మండలంలోని పలు గ్రామాలలో రియల్‌ఎస్టేట్ వ్యాపారం జోరందుకోవడంతో రియల్ భూములలో భారీ స్థాయిలో మట్టి అవసరం అవుతోంది. దీనికితోడు ఇతర అవస రాలకు కూడా మట్టికి డిమాండ్ పెరగడంతో పట్టణంలో పలువురు మట్టి తవ్వకం, రవాణా అవతారం ఎత్తారు. కొద్ది నెలలుగా ఈ వ్యాపారం మరింత జోరుగా సాగడంతో ప్రతిరోజూ లక్షల్లో అక్రమ మట్టి రవాణా జరుగుతోంది. ప్రభుత్వ భూములు, ఎస్సైన్డ్ భూములు, రైతుల పట్టా భూములలోనూ ప్రధానంగా సింగరేణి ఓపెన్ కాస్ట్ బొగ్గు గనుల కోసం నష్ట పరిహారం చెల్లించి సేకరించిన భూములలో భారీ స్థాయిలో తవ్వకాలు సాగుతున్నాయి.


కొత్తూరు-రేజర్ల మధ్య మట్టి తవ్వకాలు

వాల్టా చట్టం పరిధిలో...

సాధారణంగా మట్టి తవ్వకాలు వాల్టా చట్టం పరిధిలోకి వస్తుంది. ఈ చట్టం ప్రకారం ప్రాథమికంగా గ్రామస్థాయిలో పంచాయితీ కార్యదర్శి అక్రమ మట్టి తవ్వకాలను నిరోధించాల్సి ఉంది. ఆపై ఎంపీవో, ఎంపీడీవో, పోలీస్ శాఖలతో పాటు మండల తహసీల్దార్ ఛైర్మన్‌గా వాల్టా కమిటీ ఉంటుంది. ఆయా స్థాయిలో మట్టి అక్రమ తవ్వకాలను నిరోధించడం, దాడులు చేస్తే అక్రమ వ్యాపారులపై కేసులు నమోదు చేయాల్సి ఉంది. కానీ ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. సత్తుపల్లి మండలం కొత్తూరు, రేజర్ల, గంగారం, తుంబూరు, సిద్దారం, బుగ్గపాడు, రుద్రాక్షపల్లి గ్రామాలలో భారీగా మట్టి అక్రమ రవాణా సాగుతుంది.

గ్యాంగ్‌వార్ తరహాలో వ్యాపారుల ఆధిపత్యం

కొద్దికాలంగా మట్టి అక్రమ తవ్వకాలు, రవాణా చేస్తే వ్యాపారుల మధ్య గ్యాంగ్‌వార్ తలపించే రీతిలో వర్గపోరాటం సాగుతోందనే ప్రచారం జరుగుతోంది. గతంలో వ్యాపారులు ఎక్కడబడితే అక్రమ మట్టి తవ్వకాలు సాగించారు. ఇటీవల వ్యాపారుల మధ్య పోటీ, ఆధిపత్య పోరుతో పాటు రాజకీయ నాయకుల రంగప్రవేశంతో వర్గాలుగా విడిపోయారు. గతేడాది డిసెంబరు 14న నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ఏకకాలంలో అక్రమ మట్టి తవ్వకం, రవాణాపై దాడులు నిర్వహించిన అధికారులు ఆ తరువాత నియంత్రించడంలో విఫలమయ్యారు. దానికి కారణం రాజకీయ నాయకుల ఒత్తిడేనని ప్రచారంలో ఉంది.

పట్టించేదొకరు.. విడిపించేదొకరు...

అక్రమ మట్టి తవ్వకం, రవాణా సమాచారం ఒక రాజకీయ పార్టీలోని నాయకులు అధికారులకు చేరవేస్తుండగా అధికారులు దాడులు చేసి వాహనం స్వాధీనం చేసుకుంటే దానిని అదే పార్టీలోని మరికొందరు నాయకులు విడిపించేందుకు రంగంలోకి దిగుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా బుధవారం రాత్రి రేజర్ల శివారు నుంచి అనుమతి లేకుండా మట్టి రవాణా నుంచి సమాచారం అందడంతో పోలీసులు సదరు టిప్పర్‌ను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ వాహనాన్ని రెవెన్యూ అధికారులకు అప్పగించామని పోలీసులు చెబుతున్నా రెవెన్యూ అధికారులు మాత్రం తమకు మట్టితో ఉన్న వాహనం ఎవరూ స్వాధీనం చేయలేదని తేల్చి చెప్పారు. చివరికి అక్రమ మట్టి రవాణా చేస్తున్న టిప్పర్ నుంచి మట్టిని రెవెన్యూ కార్యాలయం ఆవరణలో అన్‌లోడ్ చేసి వాహనం వెళ్లిపోయింది. దీని వెనుక రాజకీయ నాయకుల ఒత్తిడే కారణమని ప్రచారం జరుగుతోంది. గతంలో ఇలా మట్టి వాహనాలు పట్టుకున్న సందర్భంలో కేసులు నమోదుచేసి వేలాది రూపాయల జరిమానా విధించిన సందర్భాలు ఉన్నాయి. కానీ దానికి భిన్నంగా గతరాత్రి పట్టుకున్న వాహనాన్ని రాజకీయ నాయకుడు ఒకరు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని కేసు లేకుండా విడిపించినట్లు ప్రచారం జరుగుతోంది. మట్టి తవ్వకాలకు మండలంలో ఎటువంటి అనుమతులు లేవని తహసీల్దార్ యోగీశ్వరరావు చెప్పారు. దీనిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

జాఫర్‌బావి పునరుద్ధరణ పనులు వేగిరం చేయాలి

ఖమ్మంకలెక్టరేట్, ఫిబ్రవరి8: జాఫర్‌బావి పునరుద్ధరణ, సుందరీకరణ పనులు వేగిరం చేయాలని కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం రెయిన్ వాటర్ ప్రాజెక్ట్ సభ్యులు నూతన కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిశారు. బావి పునరుద్ధరణ పనుల పురోగతి, ఇంకా చేపట్టాల్సిన పనుల గురించి వివరించారు. పనులను మరింత వేగంగా పూర్తి చేయాలంటూ కలెక్టర్ గౌతమ్ వారికి సూచించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, డీఈ నవ్యజ్యోతి, ఆర్కిటెక్చర్లు వాత్సల్య, ప్రజ్వల్, స్పాన్సర్లు రాజశ్రీ, గీత తదితరులు ఉన్నారు.


జాఫర్‌బావి పనుల వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

వెంకటేశ్వరనగర్ యూపీహెచ్‌సీ తనిఖీ

ఖమ్మం నగరంలోని వెంకటేశ్వరనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం కలెక్టర్ వీపీ గౌతమ్ తనిఖీ చేశారు. ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి ఆరోగ్యకేంద్రంలో అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. ఎన్సీడీ రిజిస్టర్ పరిశీలించి, ఎంత మందికి ఏఏ రకాల మందులు ఇస్తున్నది వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని అన్నారు. కుక్క, పాము కాటుకు మందులు అందుబాటులో ఉంచాలన్నారు.

సమాచార సేకరణను త్వరగా పూర్తి చేయాలి

చింతకాని: వంటగ్యాస్ సిలిండర్ సమాచార సేకరణను తప్పులు లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ గౌతమ్ అధికారులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని వందనంలో సమాచార సేకరణ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. సమాచారాన్ని సిబ్బంది ఆన్‌లైన్‌లో నమోదు చేసేటపుడు తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలన్నారు. సమాచార నమోదుపై సూచనలు చేశారు. పందిళ్లపల్లిలో డీఆర్‌డీవో విద్యాచందనం, నేరడలో జడ్పీ సీఈవో వింజం అప్పారావు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు చెవుల మహేష్, వల్లంకొండ మురళీ, నేహాల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో అరాచకాలు కనిపించలేదా?: రాయల

కూసుమంచి, ఫిబ్రవరి8: కాంగ్రెస్ పార్టీ అక్రమకేసులు పెట్టి దౌర్జన్యాలకు పాల్పడుతుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు ఆరోపించడం హస్యాస్పదంగా ఉందని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముత్యాలగూడెం గ్రామానికి చెందిన తమపార్టీ నాయకులు మంకిన వాసుతోపాటు 12మందిపై వారి ప్రభుత్వంలో అక్రమ కేసులు బనాయించటం గుర్తులేదా అని ప్రశ్నించారు. వారిని అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేసి నానా ఇబ్బందులకు గురిచేసిన సంగతి తాతా మధు మర్చిపోయారా అని ప్రశ్నించారు.

జిల్లా కోర్టులో ఉచిత వైద్యశిబిరం

ఖమ్మంలీగల్, ఫిబ్రవరి 8: ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కాంటినెంటల్ హాస్పిటల్ వారు జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ హాల్లో ఉచిత వైద్య పరీక్షలను గురువారం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయాధికారి బి.ఎస్. జగజ్జీవన్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బార్‌కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు, ఉపాధ్యక్షుడు మాదిరాజు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి బసవయ్య, ఎం.జె ప్రవీణ్‌కుమార్, డాక్టర్ అరుణ్‌కుమార్, డాక్టర్ శ్రావణ్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

సత్తుపల్లి ఆర్టీసీలో

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో గురువారం రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. అసోసియేట్ క్రిష్టియన్ ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని డీఎం యూ.రాజ్యలక్ష్మీ,అసిస్టెంట్ మేనేజర్ పీ.విజయశ్రీ ప్రారంభించారు. 160 రోగులకు మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏసీటీ ఫౌండర్స్ పీ.సువర్ణరాజు, స్టీఫెన్, బీ.ఆనందబాబు, ఎస్.సులోచన, రాజేష్, డేవిడ్, రిటైర్డ్ ఎంప్లాయీస్ గద్దం శ్రీనివాసరావు, రేకల విజయకుమార్, జేఆర్‌సీహెచ్.రాజు, సీహెచ్.దుర్గారావు, ఆకుల వల్లభనాయుడు పాల్గొన్నారు.

ముగిసిన మినీజాతర

ఖమ్మంసాంస్కృతికం ఫిబ్రవరి8: ఖమ్మంలోని మున్నేటి ఒడ్డున రేణుక ఎల్లమ్మతల్లి ఆలయంలో సమ్మక్క, సారక్కల మినీ జాతర గురువారం ఘనంగా జరిగింది. రెండోరోజున అమ్మవార్ల విగ్రహాలకు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. శివసత్తులు ఒడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవార్లకు మొక్కులు, బోనాలు చెల్లించుకున్నారు. ఇతర భక్తులు సైతం పెద్దఎత్తున జాతరను సందర్శించారు. అన్నదానం నిర్వహించారు.



నెలాఖరులోగా ఈకేవైసీ పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

ఖమ్మంకలెక్టరేట్,ఫిబ్రవరి8: ఈ నెలాఖరులోగా ఈకేవైసి ప్రక్రియ వందశాతం పూర్తి చేయాలని అదనపుకలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఆయన ఛాంబర్‌లో అధికారులతో ఈకేవైసి నమోదుపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు 70 శాతం ఈకేవైసి పూర్తయ్యిందని తెలిపారు. తక్కువ నమోదులు ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పౌరసరఫరాల డిటీలు ఆయా రేషన్‌డీలర్లతో సమావేశమై ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. ఈకేవైసి నమోదుకు రేషన్‌కార్డు లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు ఆయా రేషన్ డీలర్ వద్దే కాకుండా, వారు ఉన్న ప్రాంతానికి దగ్గరలో ఉన్న ఏ రేషన్ డీలర్ వద్దయినా, రేషన్ కార్డు నెంబరుతో ఈకేవైసి చేసుకోవచ్చన్నారు. ఈకేవైసి నమోదుకు ఈ నెలాఖరు గడువు ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, సివిల్ సప్లయిస్ డిటిలు సురేందర్, సత్యనారాయణ, రామ్‌చందర్, విజయ్‌బాబు, నిస్సార్, ఆర్ ఐ లు తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి8: ఈనెలాఖరులోగా ఈ-కేవైసీ చేయించు కోవాలని సివిల్ సప్లయ్ డీటీ సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 80శాతం ఈప్రక్రియ పూర్తయిందని,రేషన్‌కార్డులో కుటుంబంలోని లబ్ధిదారులు అందరూ తంబ్ వేసి ధ్రువపత్రాలను అందజేసి డీలర్లకు సహకరించాలని కోరారు. ఉన్న ప్రాంతానికి దగ్గరలోని ఏ రేషన్ డీలర్ వద్దయిన రేషన్ కార్డ్ నంబర్‌తో ఈ-కేవైసీ పూర్తి చేయించుకోవచ్చని సూచించారు. ఈ-కేవైసీ నమోదుకు ఈ నెలాఖరు గడువు ఉందని, మరలా గడువు పొడిగించే అవకాశం లేదన్నారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

శ్రీచైతన్య పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య

ఖమ్మంఖానాపురంహవేలి, ఫిబ్రవరి8: విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా విద్యనందిస్తున్నట్లు శ్రీచైతన్య పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య అన్నారు. గురువారం నగరంలోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ పాఠశాలలో జోనల్ ఐక్వస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ శ్రీవిద్య, హెడ్‌క్వాటర్స్ ఏసిపి సుశీల్ సింగ్ చౌహన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట, హన్మకొండ, రామగుండం, సిద్దిపేట, ఖమ్మం సీబీఎస్‌ఈ పాఠశాలల నుంచి 700మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.


ఐక్వస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డైరెక్టర్ శ్రీవిద్య

11న ఐదోతరగతి గురుకుల ప్రవేశ పరీక్ష

కల్లూరు, ఫిబ్రవరి8: తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వతరగతిలో ప్రవేశానికి ఈనెల11న పరీక్ష నిర్వహిస్తున్నట్లు కల్లూరు గురుకుల విద్యాలయ సంస్థ ప్రిన్సిపాల్ కె శ్రీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హాల్ టికెట్‌ను సంబంధిత వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. స్థానిక గురుకుల విద్యాలయంలో ఉదయం 9 గంటల కల్లా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. మొత్తం 384 మంది పరీక్షకు దరఖాస్తు చేసినట్లు చెప్పారు.ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించ బడదని తన ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం11నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష జరుగుతుందన్నారు.

ఆధునిక సాంకేతికతను అభివృద్ధి చేసుకోవాలి

మిస్ట్ ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ

సత్తుపల్లి, ఫిబ్రవరి8: వర్క్‌షాప్‌లో నిపుణులు చెప్పే అంశాలను శ్రద్ధగావిని ఆధునిక సాంకేతికతను అభివృద్ధి చేసుకోవాలని మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల (కొత్తూరు) ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ అన్నారు. కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఫండమెంటల్స్ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ మ్యాట్ ల్యాబ్‌పై 3రోజుల పాటు నిర్వహించే వర్క్‌షాప్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన వీఆఎన్‌ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల బాధ్యులు డాక్టర్ వై.పద్మసాయి, డాక్టర్ ఎల్‌వీ.రజిని కుమారి హాజరై విద్యార్థులకు కమ్యూనికేషన్ రంగంలో భవిష్యత్ తరాలకు ఉపయోగపడే సిగ్నల్స్‌ను విశ్లేషణ చేశారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఈసీఈ విభాగం అధిపతి డాక్టర్ జీ. ఉదయ్‌కిరణ్ భార్గవ్, కన్వీనర్ బీఆర్‌వీ.ప్రదీప్ పాల్గొన్నారు.

బకాయి వేతనాలు ఇప్పించాలని వినతి

ఖమ్మంకార్పొరేషన్,ఫిబ్రవరి8: తమకు గత 8నెలలుగా వేతనాలు రావటం లేదని, వెంటనే పెండింగ్ వేతనాలను ఇప్పించాలని పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా) రిసోర్స్ పర్సన్‌లు గురువారం మెప్మా పీడీ, నగర పాలకసంస్థ కమిషనర్ ఆదర్శ్‌సురభికి వినతిపత్రం అందచేశారు. స్వయంసహాయక సంఘాలు, నగర పాలకసంస్థకు చెందిన పలు పనులను తామే చేస్తున్నామని ఆర్పీలు కమిషనర్‌కు వివరించారు. అన్ని సర్వేలు తమ ద్వారానే చేయిస్తున్నా, వేతనాలు మాత్రం ఇవ్వటం లేదన్నారు. దీనివల్ల తాము ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే వేతనాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్పీల యూనియన్ అధ్యక్షురాలు బీ.ఉష ఆధ్వర్యంలో ఆర్పీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించండి

సీఎం రేవంత్‌రెడ్డికి వైరా ఎమ్మెల్యే వినతి

వైరా,ఫిబ్రవరి8: బంజారాల ఆరాధ్య దైవం అయిన సేవాలాల్ జయంతి రోజైన ఫిబ్రవరి15ను సెలవుదినంగా ప్రకటించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సహా పలువురు గిరిజన ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. గురువారం అసెంబ్లీలో రేవంత్‌రెడ్డిని వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అలాగే గిరిజన ఎమ్మెల్యేలు బాలూనాయక్, మురళీనాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ కలిశారు. సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ ఉత్సవాలకు రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు.


గిరిజన ఎమ్మెల్యేలతో కలిసి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న రాందాస్‌నాయక్

12న కబడ్డీ జట్ల ఎంపికలు

ఖమ్మంస్పోర్ట్స్, ఫిబ్రవరి 8: జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల12న సర్దార్‌పటేల్ స్టేడియంలో సబ్ జూనియర్ బాలుర, బాలికల కబడ్డీ జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ క్రిష్టఫర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేసి ఈనెల 16 నుంచి 19 వరకు సూర్యాపేట జిల్లా మల్లారెడిగూడెం (చింతలపాలెం) లో జరిగే 33 జిల్లాల అంతర జిల్లాల రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని తెలిపారు.

సాగర్‌జలాలతో చెరువులు, కుంటలను నింపాలి

వైరా, ఫిబ్రవరి8: జిల్లాలోని సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న పంటలకు సాగునీరందించాలని అలాగే చెరువులు, కుంటలను నింపాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం వైరాలోని బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడారు. నాయకులు తోట నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు, మేడా శరాబంద్రీ, కిలారు శ్రీనివాసరావు, తూము సుధాకర్, సామినేని బాబు, బాజోజు రమణ, అనుమోలు రామారావు పాల్గొన్నారు.

15కుట్టుమిషన్ల పంపిణీ

వైరా,ఫిబ్రవరి 8: పర్పుల్ డీఎస్‌ఏ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు చిత్తలూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 15మంది పేద మహిళలకు రూ.97,500విలువైన కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. గురువారం వైరాలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పెనుగొండ ఉపేంద్రరావు, సీహెచ్.బద్రీనాథ్, చిత్తలూరి అఖిల్, సీహెచ్. వెంకటేశ్వరరావు, సీహెచ్.నాగేశ్వరరావు, కొల్లా రాంబాబు, మాదినేని సునీత, గజ్జల కృష్ణమూర్తి, కట్ల సురేష్, సీహెచ్.శ్రీనివాసరావు, తాటికొండ రాము, మిట్టపల్లి భాస్కర్, రాయల శ్రీనివాసరావు, సుధాకర్ పాల్గొన్నారు.

ప్రయోగ పరీక్షల పరిశీలన

వైరా, ఫిబ్రవరి 8: వైరా క్రాంతి జూనియర్ కాలేజీలో గురువారం జరిగిన ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ పరీక్షలను డీఐఈవో రవిబాబు పరిశీలించారు. సైన్స్ ప్రాక్టికల్ పరీక్షల తనిఖీలో భాగంగా క్రాంతి జూనియర్ కళాశాల ప్రాక్టికల్ సెంటర్‌ను ఆయన సందర్శించి పరిశీలించారు. పరీక్షలు జరుగుతున్న తీరును తనిఖీ చేశారు. క్రాంతి కళాశాల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు జోగిరెడ్డి, హెచ్.వెంకటేశ్వరరావు, అధ్యాపకులు లింగారావు, కృష్ణారావు పాల్గొన్నారు.

వరిగడ్డి వాము దగ్ధం

మధిరరూరల్,ఫిబ్రవరి8: మండల పరిధిలోని రొంపిమళ్ల గ్రామంలో గురువారం సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించింది. గ్రామంలో ఓబుల మొగల్‌రెడ్డి అనే రైతుకు చెందిన వరిగడ్డి వాము గ్రామశివారులో ఉంది. సాయంత్రం ఐదుగంటల సమయంలో ఈ గడ్డివాముకు మంటలు అంటుకొని కాలిపోయింది. స్థానికులు ఫైరింజన్‌కు సమాచారం ఇవ్వడంతో వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. 80శాతం మేరకు వరిగడ్డి కాలిపోయింది. ఈ వరిగడ్డి విలువ రూ.40వేలు ఉంటుందని బాధిత రైతు మొగల్‌రెడ్డి తెలిపారు. అయితే ఈ అగ్నిప్రమాదం జరిగింది అంతుచిక్కటం లేదని స్థానికులు తెలిపారు.

అనారోగ్యంతో బీఆర్ఎస్ నాయకుడి మృతి

ఖమ్మంరూరల్, ఫిబ్రవరి8: మండల పరిధిలోని వరంగల్‌క్రాస్‌రోడ్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు వెంపటి వీరన్న (48) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జెడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, బీఆర్ఎస్ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, తదితరులు వీరన్న మృతదేహన్ని సందర్శించి నివాళులర్పించారు.

అల్పాహారానికి రూ.8వేల వితరణ

ముదిగొండ, ఫిబ్రవరి 8: మండలంలోని పెద్దమండవ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకుగానూ గ్రామస్థుడు మన్నెం కోటయ్య రూ.8వేలను వితరణగా అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుంగతుర్తి సుబ్బారావుకు రూ.8వేలను గురువారం కోటయ్య అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంగళరావు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవి, నక్షత్రమణి, మీరావలి, పద్మశ్రీ, వీరన్న, శ్రీలక్ష్మి, సరస్వతీ పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ నమోదు ప్రక్రియ ప్రారంభం

చింతకాని, ఫిబ్రవరి 8: కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాలు అమలుకు సంబంధించి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందించే ప్రక్రియలో భాగంగా విద్యుత్ సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికి తిరిగి విద్యుత్ బిల్లుతో పాటు సమాచార నమోదును చేపడుతున్నారు. గురువారం మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి గృహంలో లబ్ధిదారుని సమాచారాన్ని ఏఈ వెంకన్న సేకరించారు.

పశువైద్య శిబిరం విజయవంతం

కల్లూరు,ఫిబ్రవరి8: మండలంలోని లక్ష్మీపురంలో గురువారం పశుసంవర్ధకశాఖ తరపున నిర్వహించిన పశువైద్యశిబిరం విజయవంతమైంది. ఈ శిబిరాన్ని వైద్యాధికారి కె మమత ప్రారంభించారు. గర్భాశయ వాపు, చీము చేరటం, పడ్డలలో గర్భాశయ పెరుగుదల లోపం, అండాశయ లోపాలకు చికిత్సలు చేయడం జరిగింది. పశువులకు చూడి పరీక్షలు, ఎదకు వచ్చిన పశువులకు కృత్రిమ గర్భధారణ చేశారు. ఈ కార్యక్రమంలో విఎల్‌వో శ్రీనివాసరావు, జెవివో రాధకృష్ణ, రామకృష్ణ, ఎస్‌వోలు వెంకటేశ్వర్లు, గోపాలమిత్ర అప్పారావు, విజయకుమార్, హనుమంతరావు, కృష్ణప్రసాద్, రవి పాల్గొన్నారు.

ఐదు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి8: మండలంలోని వివిధ ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న 5ఇసుక ట్రాక్టర్లను గురువారం ఎస్ఐ వారాల శ్రీనివాస్ ఆధ్వర్యంలోపట్టుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు. మండలంలోని ఆకేరు, పాలేరు నదినుంచి తరలిస్తున్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేశారు.

కానిస్టేబుల్ అభ్యర్థులకు వైద్యపరీక్షలు

ఖమ్మంక్రైం,ఫిబ్రవరి8: సివిల్ కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన మహిళా అభ్యర్థులకు నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యవంతంగా ఉన్నారా లేరా అని నిర్ధారించుకు నేందుకు ఈ పరీక్షలు నిర్వహించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులతో పాటు పలువురు మహిళా అభ్యర్థులు హాజరయ్యారు.

సత్తుపల్లిలో రజక సంఘ ఎన్నికల కోలాహలం

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి8: సత్తుపల్లి మునిసిపాలిటీ పరిధిలోని రజక సంఘ ఎన్నికల ప్రచారం కోలాహలంగా సాగుతుంది. పట్టణంలోని 23వార్డులకు చెందిన సుమారు 1000మంది ఓటర్లు ఈ ఎన్నికలలో పాల్గొనున్నారు. ముగ్గురు అభ్యర్థులు అధ్యక్ష పదవికి పోటీ పడుతుండగా ఈ ఎన్నికలలో ఓటు వేసేందుకు పురుషులు మాత్రమే పాల్గోనాల్సి ఉంటుంది. వేంసూర్ రోడ్‌లోని దోబీఘాట్ వద్ద నిర్వహించనున్న ఈ ఎన్నికలు జరుగనుండగా విరివాడ నాగభూషణం (గ్యాస్‌పొయ్యి), అల్లాడి రాము (కళ్లజోడు), పర్సా సోమయ్య (గడియారం) అధ్యక్ష పదవికి పోటీ పడుతున్నారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అధ్యక్ష పదవికి పోటీ పడుతున్న విరివాడ నాగభూషణం మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటును తన గుర్తు గ్యాస్‌పొయ్యిపై వేయాలని అభ్యర్థించారు. గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన జరిగిన నిర్మాణానికి నోచుకున్న మోడ్రన్ దోబీఘాట్‌ను పూర్తిస్థాయిలో నిర్మించడంతో పాటు ఫంక్షన్‌హాల్, చుట్టూతా ప్రహరీ నిర్మాణంతో పాటు కార్యక్రమాల నిర్వహణ సామాగ్రిని పొందుపరిచేందుకు పనిచేస్తానని హామీ ఇచ్చారు.


మాట్లాడుతున్న నాగభూషణం

నేడు మండల సమావేశం

వైరా, ఫిబ్రవరి8: ఈనెల తొమ్మిదిన వైరా మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో డి.కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఎంపీపీ వేల్పుల పావని అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, మండల అధికారులు హాజరుకావాలని సూచించారు.

విప్లవం కోసం ఐక్యమవుదాం

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి8: ప్రజాఉద్యమాల కోసం విప్లవపార్టీలు ఐక్యమవుదామని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లానాయకులు కమ్మకోమటి నాగేశ్వరరావు, బండెల వెంకయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని పిండిప్రోలులోని రాయల వెంకటనారాయణ స్మారకభవనంలో పార్టీ మండల జనరల్‌బాడీ సమావేశంలో మాట్లాడారు.

ధ్యాన మందిరాన్ని సందర్శించిన నాగేశ్వర్

నేలకొండపల్లి, ఫిబ్రవరి8: మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ నాగేశ్వర్ గురువారం సాయంత్రం నేలకొండపల్లిలోని భక్తరామదాసు ధ్యాన మందిరాన్ని సందర్శించారు. అంతకు ముందు బౌద్ధస్థూపాన్ని, ప్రకృతి ఆశ్రమాన్ని సందర్శించారు. భక్తరామదాసు ధ్యాన మందిరానికి వచ్చిన ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం శాలువాలతో సత్కరించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ఖమ్మంఖానాపురంహవేలి ఫిబ్రవరి8: నగరంలోని 1వ డివిజన్ కైకోండాయిగుడెంలో కొలువైవున్న అంకమ్మ, మహాలక్ష్మమ్మ, ముద్దిరావమ్మ అమ్మవార్ల ఆలయ నిర్మాణానికి పలువురు విరాళం ఇచ్చారు. శ్రీదేవి గ్రానైట్ యజమాని ఎస్.వెంకటేశ్వరరావు, శ్రీదేవి దంపతులు రూ.10వేలు, రాతిగ్రానైట్స్ యజమాని కోయ సత్య మోహన్ పద్మజా దంపతులు రూ.11,116 ఆలయ కమిటీకి అందజేశారు.

మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించరూ

- ఉప్పలచలక వాసుల వేడుకోలు
- ఐదు కిలోమీటర్ల దూరం వరకు కాలినడకన

కొణిజర్ల,ఫిబ్రవరి8: మట్టి రోడ్డు ఉన్నప్పుడు.. రోజుకు మూడుసార్లు వచ్చిన బస్సు.. బీటీ రోడ్డు అయ్యాక బస్ సౌకర్యం నిలిపివేశారని కొణిజర్ల మండలం ఉప్పలచలక గ్రామప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూరుమూల గిరిజన గ్రామం అయినందుకేనా తమ గ్రామ ప్రజలను నిర్లక్ష్యం చేస్తున్నారు అంటూ ప్రజలు ఆగ్రహిస్తున్నారు. ఖమ్మం వెళ్లి చదువుకునే పిల్లలు పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు చాలా మంది ఉన్నారని, తమ మొర ఆలకించి బస్‌సౌకర్యాన్ని పురుద్ధరించాలని వేడుకుంటున్నారు. గతంలో ఆర్టీసి బస్సు ఖమ్మం నుంచి పంగిడి మీదగా మూలగుడెం, ఉప్పలచలక, శ్రీనివాస్‌నగర్, గద్దలగూడెం వరకు వచ్చేదని, అప్పుడు రహదారి సౌకర్యం కూడ సక్రమంగా లేదని అయిన బస్‌ను వేశారని, అన్ని ఉన్నా నేడు బస్ రావడంలేదని ఆవదేన వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు ఖమ్మం రావాలంటే ఐదు కిలోమీటర్లు నడిచి వచ్చి పంగిడి వద్ద బస్సు ఎక్కాల్సి వస్తుందని, తమ ఇబ్బందులు గ్రహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మూడు సంవత్సరాల నుంచి ఇబ్బందులు పడుతున్న ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన చెందుతున్నారు.


బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్న గ్రామస్తులు